# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 258 | శనివారం 13 -09 -2025 | పేజీలు : 12 | వెల-3


## నిధులకు భరోసా

వెలిగొండ మొదటి సొరంగం
వెలిగొండపై సీఎం సమీక్ష
పనుల పూర్తికి స్పష్టమైన ఆదేశం
హామీ ప్రకారం తొలిదశ పూర్తికి చర్యలు
రూ.2,059 కోట్లు అవసరమని అధికారుల ప్రతిపాదన
వెంటనే అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
పెండింగ్‌లో ఉన్న రూ.456 కోట్లకు తక్షణం క్లియరెన్స్

వివరాలు 2లో



## ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం



నంద్యాల రూరల్, సెప్టెంబర్ 12 పల్లె వెలుగు

భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

## బాసర నుంచి భద్రాచలం వరకూ..
## శాశ్వత ఘాట్లు

"గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభ మేళాగా నిర్వహించాలి. పరీవాహకంలోని 74 ఆలయాల్లోనూ పుష్కరాల నిర్వహణకు శాశ్వత ఏర్పాట్లు చేయాలి. పుష్కర ఘాట్లను శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలి. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయండి" అని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని సూచించారు. రద్దీని అంచనా వేసుకొని పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని నిర్దేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. "2027లో జూలై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి.

2లో

రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలూ శాశ్వత ప్రాతిపదికనే..
దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు నిర్వహిద్దాం
ప్రధాన ఆలయాలు, అక్కడి ఘాట్ల అభివృద్ధికి తొలి ప్రాధాన్యం
గోదావరి పుష్కరాలపై సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్ నిర్దేశం



## 'అమరావతిపై' మళ్లీ బూటకం

వివరాలు 2లో



ఈసారి సజ్జల మాయ మాటలు జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే విశాఖ వెళ్లరు
'ఇక్కడి నుంచే పాలన సాగిస్తారు
రైతుల ప్లాట్లు అభివృద్ధి చేసి విలువ పెంచుతాం
అమరావతిలో ఉన్న కట్టడాలు చాలు
సచివాలయం, భవనాలు ఉన్నాయి కదా
కొత్త నిర్మాణాలు అవసరం లేదు
ఇవీ సజ్జల రామకృష్ణా? రెడ్డి సుద్దులు
2019కి ముందునాటి డ్రామా మళ్లీ మొదలు
నాడు అధికారంలోకి రాగానే '3 ముక్కలాట'
రాజధాని రైతులపై పగబట్టి వేధింపులు
అమరావతి ఎడారి, శ్మశానం అంటూ ఎద్దేవా
ఇప్పుడు అవన్నీ మరిచి 'రివర్స్ ప్రేమలు'

## జగన్ అసెంబ్లీకి రావాలి: పవన్ కల్యాణ్

వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనన్న పవన్
ఏపీలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుపై పవన్ దృష్టి
తెలుగు సినిమా పరిశ్రమకు ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ

2లో

భారత రాజ్యాంగాన్ని గౌరవించి వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. బహుశా వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనని, కానీ అది



## రోగుల ప్రాణాలతో చెలగాటం

గత నెలలో జలుమూరు మండలం కూర్మనాథపురానికి చెందిన ఒక రైతు ఒక్కసారిగా కళ్లు తిరిగి మూర్ఛపోయాడు. కుటుంబ సభ్యులు నరసన్నపేట మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ మూడు రోజులపాటు చికిత్స అందజేయగా.. ఓవర్‌డోస్ మందులు ఇవ్వడంతో కిడ్నీ మీద ప్రభావం పడి సోడియం లెవెల్స్ పెరిగాయి. దీంతో ఆ రైతును శ్రీకాకుళంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ 15 రోజులపాటు చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు ఇటీవల గుంటూరు జిల్లా తూరకపాలెంలో వరుస మరణాలు సంభవించాయి. గ్రామంలో జ్వరాల బారిన పడినవారికి ఆర్ఎంపీ వైద్యుడు కల్తీ సిలైన్ ఎక్కించడంతోనే పలువురు మ ృతి చెందినట్టు వైద్యపరిశోధకులు నిర్ధారించారు. తాజాగా గురువారం భామిని మండలం ఘనసర గ్రామానికి చెందిన తేజాలమ్మ తన భర్త సూర్యనారాయణతో కలిసి కొత్తూరులో పీఎంపీ నాగేశ్వరరావు నిర్వహిస్తున్న ప్రైవేటు క్లినిక్‌కు వెళ్లింది.




పీఎంపీ, ఆర్ఎంపీల వద్దే అన్నీ..
మోతాదుకు మించి వైద్యం
చోద్యం చూస్తున్న అధికారులు

వివరాలు 2లో

## ఇన్నోవేషన్ హబ్‌గా ఆంధ్ర మంత్రి కొండపల్లి



# నిధులకు భరోసా

తాజా అంచనాల ప్రకారం వెలిగొండ ప్రాజెక్టు వ్యయ అంచనా సుమారు రూ.10వేల కోట్లకు చేరుతుండగా అందుకనుగుణంగా ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలోని పశ్చిమ ప్రాంతంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. అందులో భాగంగా ఆ ప్రాంతానికి అత్యంత కీలకమైన వెలిగొండ పూర్తిపై పలు సందరాేలేలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు భరోసా ఇస్తున్న సీఎం.. అందుకు అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు, ఇతర సందరాేలేలోనూ 2026 జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తిచేసి నీరివ్వనున్నట్లు సీఎం ప్రకటించి ఉన్నారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానని, తదనుగుణంగా పనులు పూర్తి చేయాల్సిందేనని మరోసారి ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు.

**తక్షణం రూ.2వేల కోట్లు కావాలి** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ప్రాజెక్టు పనులపై గురు వారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష చేశారు. అందులో వెలిగొండ ప్రాజెక్టుపై లోతుగా సమీక్షించారు. రాష్ట్రస్థాయి జలవనరుల శాఖ ఉన్నతాధికారులతోపాటు ఇక్కడి నుంచి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్, ఎస్ఈ అబూత్ ఆలీంలు పాల్గొన్నారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు సుమారు రూ.6వేల కోట్ల వరకు వెచ్చించారు. టన్నెళ్ల తవ్వకాలు, డ్యాంల నిర్మాణాలు, ప్రధాన కాలువల తవ్వకాలు, హెడ్ రెగ్యులేటరీ నిర్మాణం తదితర అనేక పనులు జరిగాయి. కాగా సీఎం ఆదేశాల మేరకు వచ్చే జూన్‌కు తొలిదశ పనులు పూర్తిచేసి లక్షా 19వేల ఎకరాలకు సాగునీరు, 8లక్షల మందికి తాగునీరు ఇవ్వాలంటే సుమారు రూ.2,059 కోట్లు నిధులు అవసరమని ఆ సమీక్షలో అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అందులో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు సంబంధించి రూ.456 కోట్లు పనులకు ఆర్థికశాఖ నుంచి అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.

**సీఎంవో అధికారులకు ఆదేశాలు**

ఆయా ఫ్యాకేజీల వారీగా నిధులు ఇచ్చేందుకు సమీక్షా సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న అనుమతులు తక్షణం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఎంవో అధికారులను ఆదేశించిన ఆయన పునరావాస చర్యలకు అవసరమైన నిధులను తాను చూసుకుంటానన్నారు. మిగిలిన పనులకు సంబంధించి ఉన్నత స్థాయి అధికారులు అవసరానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆ రకంగా నిధుల విషయంలో అదికారులకు భరోసా ఇచ్చిన సీఎం ఎట్టి పరిస్థితుల్లో తాను ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం వచ్చే జూన్‌కు తొలిదశ పనులు పూర్తిచేసి ప్రాజెక్టుకు నీరు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మొత్తం మీద ప్రభుత్వ చర్యలు, సీఎం ఆదేశాలు వెలిగొండపై ఆశాజనక పరిస్థితిని సూచిస్తున్నాయి.

# ‘అమరావతి’పై మళ్లీ బూటకం

ఎన్నికల ముందు ఒక మాట! అధికారంలోకి వచ్చాక మరో పాట! ‘అమరావతి’పై వైసీపీ ఇప్పటికే ఒకసారి జనాన్ని మాయ చేసింది. ఇప్పుడు మరోసారి అదే చేస్తోంది. ఈసారి వైసీపీ కీలక నేత సజ్జల రామకృషా? రెడ్డి తెరపైకి వచ్చారు. శుక్రవారం ఒక ప్రైవేటు సంస్థ నిర్వహించిన చర్చలో పాల్గొన్నారు. ‘ఈ దఫా రాజధాని నిర్మాణం పూర్తవుతుందని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఒకవేళ మళ్లీ మీరొస్తే మార్చరు కదా!’ అన్న ప్రశ్నకు.. “ఇప్పటికే రాజధాని ఉంది కదా! సచివాలయం ఉంది. ఆయన (చంద్రబాబు) కొత్తవి కట్టకపోతే చాలు. ఉన్నదాంతో నడుపుకోవచ్చు” అని సజ్జల అన్నారు. ‘అమరావతిలో ఒక్క ఇటుక కూడా పడలేదు, అది ఎడారి, శ్మశానం’ అని 2019 ఎన్నికల ముందు వైసీపీ నేతలు అక్కసు ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు... సజ్జల రామకృషా? రెడ్డి “అమరావతిలో రాజధాని ఉంది కదా! సచివాలయం కూడా ఉంది” అని చెప్పడం గమనార్హం. ఇక... రాజధాని రైతులను పగవాళ్లుగా భావించి, వారిని అన్నిరకాలుగా హింసించిన జగన్ సర్కారుకు ప్రధాన సలహాదారుగా ఉన్న సజ్జల... ఇప్పుడు అదే అమరావతి రైతులపై కపట ప్రేమను ప్రదర్శించారు. “మేం రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి పూర్తి చేసే వాళ్లం. ఈసారి రైతుల ప్లాట్లను అభివృద్ధి చేసి, వాటి సేలబులిటీ పెంచుతాం” అని రెండో నాల్కను బయట పెట్టారు.

**ఆ అరాచకం మరిచిపోయారా?** వైసీపీ అధినేత జగన్ 2019 ఎన్నికలకు ముందు గుంటూరులో పార్టీ ప్లీనరీ నిర్వహించారు. రాజధానిగా అమరావతే ఉంటుందని నమ్మబలికారు. అందుకే తాడేపల్లిలో సొంత నివాసం ఏర్పాటు చేసుకున్నాననీ చెప్పారు. ‘ఒక్కచాన్స్’ అని వేడుకున్నారు. ప్రజలు అధికారం ఇవ్వగానే తన నిజస్వరూపాన్ని బయటపెట్టారు. అమరావతిని అటకెక్కించి ‘మూడు ముక్కలాట’కు తెరలేపారు. ఆ తర్వాత అమరావతి విధ్వంసానికి ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. క్యాబినెట్ సమావేశాలున్నప్పుడు మినహా... మరెన్నడూ సచివాలయానికేసి చూడలేదు. హైకోర్టు తీర్పులతోనూ జగన్ తీరు మారలేదు. ప్రాం తాల మధ్య గొడవలు పెట్టేలా వ్యవహరించారు. అమరావతిపై నాటకాలతోపాటు... ఐదేళ్ల అరాచకాలపై జనం మండిపోయారు. ఎన్నికల్లో వైసీపీని 11 స్థానాలకే పరిమితం చేశారు. ఆపై ఏడాదిన్నరకే సజ్జల రామకృషా? రెడ్డి నోట అమరావతిపై కొత్త పాట వినిపించడం గమనార్హం! అమరావతిపై వైసీపీ కసి, ద్వేషం ఏమా త్రం తగ్గలేదన్నది నిజం. అమరావతి నిర్మాణానికి నిధులు రాకుండా అడ్డుకునేందుకు తెరవెనుక ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవద్దం టూ సింగపూర్ ప్రతినిధులకు లేఖలు పంపారు. ఇక రాష్ట్రాభివృద్ధిపైనా వైసీపీది ‘విధ్వంసం-2.0’ విధానమే. మెడికల్ కాలేజీల విషయంలో జగన్ జారీ చేసిన హెచ్చరికలే దీనికి నిదర్శనం. జగన్ పూర్తి చేయకుండా వదిలేసిన, పునాదులకే పరిమితం చేసిన పది మెడికల్ కాలేజీలను పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో అభివృద్ధిచేయాలని కూటమి సర్కారు నిర?యించింది. దీనిపై వైసీపీ అధినేత జగన్ హెచ్చరికలకు దిగారు. ఆ టెండర్లలో పాల్గొనొద్దు అని సూటిగా ‘వార్నింగ్’ ఇచ్చారు. అధికారంలో ఉండగా... సింగపూర్ ప్రభుత్వాన్నే బెదిరించి, భయపెట్టి అమరావతి ప్రాజెక్టు నుంచి తరిమేశారు. ‘రివర్స్ టెండరింగ్’ పేరుతో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చారు. కానీ... ‘మేం అధికారంలో ఉండగా ఒక్క పారిశ్రామిక వేత్తనూ వెళ్లగొట్టలేదు’ అని ఇప్పుడు సజ్జల సుద్దులు చెబుతున్నారు.

**ఈ హెచ్చరికతో మళ్లీ భయాలు** మళ్లీ అధికారంలోకి వస్తే ‘విధ్వంసం 2.0’ చూపిస్తామని జగన్ ఇప్పుడు చెప్పకనే చెబుతున్నారు. దీంతో... ‘అమ్మో మళ్లీ జగనా’ అని సామాన్య ప్రజలు, వ్యాపార, వాణిజ్య, పెట్టుబడిదారులు భయపడిపోతున్నారు.

**సజ్జల కట్టిన ‘గాలి మేడలు’** విజయవాడను తాము చాలా అభివృద్ధి చేశామని సజ్జల రామకృషా? రెడ్డి లేని గొప్పలు చెప్పుకొన్నారు. ‘విజయవాడలో కొత్త ఫ్లై ఓవర్లు పూర్తి చేశాం. అమరావతిని అనుసంధానించే పశ్చిమ బైపాస్ రోడ్డును మేమే వేశాం. చివరికి చంద్రబాబు ఇంటి ముందు కరకట్ట రోడ్డు కూడా మేమే వేశాం” అని సజ్జల పేర్కొన్నారు. అసలు వాస్తవమేమిటంటే... కరకట్ట రోడ్డు అభివృద్ధికి 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం టెండర్లు పిలిచింది. జగన్ వచ్చాక వాటిని పక్కన పెట్టారు. ఇప్పటికీ అక్కడ సింగిల్ రోడ్డే ఉంది. విజయవాడలో కనకదుర్గ ఫ్లైఓవర్లన్నీ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులే. కనకదుర్గ ఫ్లైఓవర్ పూర్తి కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ, చొరవ తీసుకుని... కాంట్రాక్టు సంస్థను కదిలించి పూర్తి చేయించింది. బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్లను సీఎం హోదాలో ప్రారంభించేందుకు జగన్ సిద్ధమైనా... కేంద్ర మంత్రి గడ్కరీ అంగీకరించలేదు. ఆయన ఢిల్లీ నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఇక.. వెస్ట్ బైపాస్ కూడా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టే. ఇది ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రతిపాదించిన ప్రాజెక్టు. అలైన్‌మెంట్ కూడా అప్పుడే నిర?యించారు. రాజధాని ఆ తర్వాతే వచ్చింది. కాంట్రాక్టు సంస్థను ఒప్పించి ఈ పనులను పూర్తి చేయించేందుకు అప్పుడే టీడీపీ ప్రభుత్వం తీవ్ర స్థాయిలో కృషి చేసింది. కోర్టు వివాదాలు, ఆ తర్వాత పరిష్కారాలతో పనులు ముందుకు సాగాయి. అంతేతప్ప... ఇది జగన్ సర్కారు చేపట్టిన ప్రాజెక్టు కాదు. సజ్జల చెప్పినట్లుగా రాజధానిని అనుసంధానించాలన్న ప్రేమా లేదు.

# రోగుల ప్రాణాలతో చెలగాటం

కాళ్లు పీకులు, నొప్పులుగా ఉన్నాయని చెప్పింది. నాగేశ్వరరావుకు ఆమెకు ఇంజక్షన్ ఇవ్వగా డోస్ ఎక్కువై.. భర్త కళ్లముందే ప్రాణాలు కోల్పోయింది.

నరసన్నపేట పట్టణంలో ఓ వ్యక్తి.. ఎటువంటి వైద్యవిద్య చదవలేదు. కానీ విరిగిన కాళ్లు, చేతులకు చికిత్స చేస్తున్నారు. కొంతమందికి నయమవుతుంది. కానీ చాలామంది ఆయన వైద్యం కారణంగా అంగవైకల్యం బారిన పడ్డారు.కొన్ని రోజుల కిందట సారవకోట మండలం ఒక గ్రామంలో ఓ వ్యక్తి ఆయాసంతోపాటు చెమట పడుతుందోందని ఓ ఆర్ఎంపీ వద్దకు వెళ్లాడు. ఆయన సెలైన్ బాటిన్ పెట్టి.. చికిత్స అందజేశాడు. ఆ వ్యక్తి ఆరోగ్యం మరింత క్షీణించడంతో వెంటనే కుటుంబ సభ్యులు నరసన్నపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆయనకు గుండెకు సంబంధించిన సమస్య ఉందని, కొంచెం ఆలస్యమైతే చనిపోయేవాడని వైద్యులు తెలిపారు...ఇలా జిల్లాలోని చాలా గ్రామాల్లో కొంతమంది ఆర్ఎంపీలు, పీఎంపీలు క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. శంకర్‌దాదా ఎంబీబీఎస్ సినిమాలో హీరో మాదిరి.. తమకు వైద్యం గురించి పూర్తిగా తెలియకపోయినా డాక్టర్ల అవతారమెత్తుతున్నారు. మందులివ్వడమే కాదు.. ఆపరేషన్లు సైతం చేసేస్తున్నారు. పట్టణాల్లో పెద్దాసుపత్రికి వెళితే ఖర్చు భరించలేమన్న కారణంతో చాలామంది పేదలు మోకాళ్ల , కీళ్ల నొప్పులు, జ్వరాలతో బాధపడుతూ.. గ్రామాల్లో ఆర్ఎంపీలను ఆశ్రయిస్తుంటారు. ఈ నేపథ్యంలో కొందరు ఆర్ఎంపీలు ధనార్జనే ధ్యేయంగా వైద్యం చేస్తున్నారు. ప్రథమ చికిత్స అందించాల్సిన వీరు ఏకంగా ప్రత్యేక భవనాల్లో పడకలు ఏర్పాటు చేసి రోగులకు వైద్యం అందజేస్తున్నారు. కొన్నిచోట్ల క్లినిక్, మందుల దుకాణం.. అన్నీ ఒకే గదిలో నిర్వహిస్తున్నారు. ఇంకొందరు అనుమతులు లేకుండానే మందులషాపులు, ల్యాబ్‌లు కూడా నిర్వహిస్తున్నారు. ఇష్టాను సారంగా రక్త, మూత్ర పరీక్షలు చేస్తున్నారు. మరి కొందరైతే మెడికల్ దుకాణాల్లోనే అన్ని రకాల వైద్య చికిత్సలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**నిబంధనలు ఇలా..** నిబంధనల మేరకు ఆర్ఎంపీలు ప్రథమచికిత్స మాత్రమే చేయాలి. ఎలాంటి ఇంజక్షన్లు ఇవ్వకూడదు. ఎవరైనా జ్వరంతో బాధపడుతూ వస్తే సాధారణ మాత్రలే ఇవ్వాలి. తీవ్రత ఎక్కువగా ఉంటే సమీపంలోనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి సిఫారసు చేయాలి. కానీ కొందరు ఆర్ఎంపీలు తమ పరిధి దాటి చికిత్సలు చేస్తున్నారు. ప్రతీ సమస్యకు ఇంజక్షన్ ఇచ్చేస్తున్నారు. ఎక్కువ మోతాదులో యాంటీబయోటిక్స్, స్థిరాయిడ్స్ వంటివి సూచిస్తున్నారు. కొన్నిరకాల ఫెయిన్ కిల్లర్లు ఇస్తున్నారు. వీటివల్ల రోగనిరోధక శక్తిపై ప్రభావం చూపుతోంది. కొంతమంది రోగులకు కిడ్నీలు కూడా పాడైపోతున్నాయి. గర్భిణులు, చిన్న పిల్లలకు ఎలాంటి చికిత్స చేయకూడదు. ఫార్మసీ సర్టిఫికెట్లు దగ్గర ఉంచుకుని మందుల దుకాణాలు నిర్వహించడం కూడా నిబంధనకు విరుద్ధమే. ఇలాంటివాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో జిల్లాలోని గిరిజన, మారుమూల ప్రాంతాల్లో డమ్మీ చేతి సంచి డాక్టర్ల వ్యవహారంతో చాలామంది ప్రాణాలు పైకిపోతున్నాయి. ఆర్ఎంపీలు చేసే ఇంజక్షన్లు వికటించిన సందరాేలు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. మోతాదుకు మించి మందులు ఇవ్వడంతో కొంతమంది అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు** ఆర్ఎంపీలు, పీఎంపీలు రోగులకు ఇంజక్షన్లు, సెలైన్ ఎక్కించరాదు. వారి వద్దకు వచ్చే రోగులకు ప్రథమచికిత్స అందజేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలి. శస్త్రచికిత్సలు, కీళ్లు విరిగితే కట్లు వేయడం చేయరాదు. ఇలాంటి వారిపై ఫిర్యాదులు వస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

## జగన్ అసెంబ్లీకి రావాలి: పవన్ కల్యాణ్

తమ ప్రభుత్వంలో చెల్లదని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ) క్యాంపస్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ తెలిపారు. ఈ ముఖ్యమైన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో త్వరలోనే చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఒక చిన్నపాటి భారతదేశంలా ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. తనకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యమూర్తి ఈ సంస్థ గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని ఆయన గుర్తుచేసుకున్నారు. సమాజంలో కళలకు సరైన ప్రోత్సాహం లేకపోతే హింస పెరిగే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సినీ పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీకి అవసరమైన సౌకర్యాలు, రాయితీలపై తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, ఉపరాష్ట్రపతి రాధాకృష?న్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పవన్ హాజరయ్యారు. అపార అనుభవజ్ఞుడైన రాధాకృష?న్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని, ఆయన నేతృత్వంలో రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాసర నుంచి భద్రాచలం వరకూ.. శాశ్వత ఘాట్లు

ఇప్పటి నుంచి 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వత ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించాలి. అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతోపాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలి. ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అక్కడి పుష్కర ఘాట్ల అభివృద్ధిని తొలి ప్రాధాన్యంగా ఎంచుకోవాలి. ఆలయ అభివృద్ధితోపాటు శాశ్వత ఘాట్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. ఒకేరోజు రెండు లక్షల మంది భక్తులు స్నానాలకు వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉండాలి” అని సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. రహదారుల నిర్మాణంతోపాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగునీరు, వసతి తదితర భక్తులకు అవసరమైన సదుపాయాలన్నీ ఉండేలా పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహకంలోని ఆలయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో సందర్శించి, ఆలయ కమిటీలు, అధికారులతో చర్చించి.. అవసరమైన అభివృద్ధి పనుల జాబితాను తయారు చేయాలని చెప్పారు.

**కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా జాబితా** బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం తదితర ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రస్తుత పుష్కర ఘాట్లను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, స్వఛ్ భారత్, జల్ జీవన్ మిషన్‌తోపాటు కేంద్ర పథకాలతో సమన్వయం ఉండే పనులను గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని నిర్దేశించారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమీక్షలో మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం మేడారం పర్యటన రద్దు

సీఎం రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటన రద్దయింది. వాస్తవానికి సీఎం తాడ్వాయి మండలంలోని మేడారంలో జరుగుతున్న మహా జాతర పనులను శనివారం పర్యవేక్షించాల్సి ఉంది. కాగా, పర్యటన రద్దుకు గల కారణాలు అధికారికంగా వెల్లడి కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరుగుతున్న కాల్పులే కారణం కావచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనికితోడు సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల మార్పుపై జరుగుతున్న వివాదం కూడా పర్యటన రద్దుకు ఒక కారణంగా భావిస్తున్నారు.

## ఇన్నోవేషన్ హబ్‌గా ఆంధ్ర: మంత్రి కొండపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శక్తివంతమైన మౌలిక సదుపాయాలతో ఇన్నోవేషన్ హబ్‌ల కేంద్రంగా మారిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఇంటర్నేషనల్ మెకానికల్ ఇంజనీరింగ్ కాంగ్రెస్ అండ్ ఎక్స్‌పొజిషన్ ఇండియా 2025 సదస్సు శుక్రవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగింది. సదస్సులో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ, ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు, స్టార్టప్‌లకు ఎక్కువ అవకాశం కల్పిస్తుందని చెప్పారు. సదస్సులో వివిధ దేశాల నుంచి వచ్చిన పారిశ్రామిక వేత్తలు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిట్ వలలో జగన్ బంధువు

### సందీప్‌రెడ్డిని ప్రశ్నించిన అధికారులు

### తెలంగాణలోని కంపెనీలో 8గంటలు సోదాలు

### విలువైన పత్రాలు, కంప్యూటర్ డేటా స్వాధీనం



మద్యం స్కాం కేసు విచారణలో సిట్ అధికారులు వేగం పెంచారు. శుక్రవారం తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో మాజీ సీఎం జగన్ బంధువు సందీప్‌రెడ్డికి చెందిన కంపెనీలో సోదాలు జరిపారు. విజయవాడకు చెందిన పది మంది సిట్ అధికారుల బృందం .. సందీప్‌రెడ్డి నిర్వహణలోని గ్రీన్‌టెక్ ఇంజనీరింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్దకు శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో చేరుకుంది. సోదాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. ఇదే సమయంలో మరో బృందం సందీప్‌రెడ్డిని ప్రశ్నించినట్టు సమాచారం. అయితే, సందీప్‌రెడ్డి కొన్ని ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు ఇచ్చినట్టు తెలిసింది. కంపెనీ సిబ్బందిని కూడా వేరు వేరుగా ప్రశ్నిస్తూ వారి స్టేట్‌మెంట్లను నమోదుచేశారు. అనంతరం కార్యాలయం నుంచి పలు విలువైన పత్రాలు, బ్యాంకు లావాదేవీల స్టేట్‌మెంట్లు, ప్రాజెక్టు ఒప్పందాలు, ఇన్‌కం ట్యాక్స్ ఫైలింగ్‌లు, డిజిటల్ డేటాను సిట్ అధికారులు తమ వెంట తీసుకువెళ్లినట్టు సమాచారం.

# దోపిడీలో దోపిడీ

**తిరుపతిలో చెవిరెడ్డి మార్క్ నయా దందా!**

**36 కోట్ల విలువైన భూమి 2.93 కోట్లకే**

**మద్యం సొమ్ముతో అర్చకుడి ఆస్తి కొనుగోలు**

**అర్చకుడి భార్యకు 24 లక్షలే చెల్లింపు**

**మిగిలిన 2.69 కోట్లకు గాను అనుచరులకు ఆమే అప్పు ఉన్నట్టుగా నోటు తయారీ**

**వారి పేరిట డొల్ల కంపెనీలు సృష్టించి బదిలీ**

దోపిడీలో కొత్త రకం దోపిడీ! ఇలా కూడా దోచుకోవచ్చా అని విస్తుపోయేలా నిలువు దోపిడీ! వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మాత్రమే ఇది సాధ్యం! మద్యం ముడుపుల్ని ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థులకు పంచిన ఆయన.. గతంలో చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యేగా, టీటీడీ పాలకమండలి సభ్యుడిగా, తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(తుడా) చైర్మన్‌గా పనిచేసి.. ఏడుకొండల నుంచి కింది వరకూ ప్రత్యేక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తన కుమారుల కోసం ఆంధ్రా నుంచి ఆఫ్రికా వరకూ రూ.వందల కోట్ల ఆస్తులు పోగేశారు. ఈ క్రమంలో తిరుపతి జిల్లా తిరుచానూరు అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకుడి కుటుంబ ఆస్తిపై కన్నేశారు. వారిపై ఒత్తిడి తెచ్చి తిరుపతి శివారున ఉన్న రూ.36 కోట్ల విలువ చేసే 2.93 ఎకరాలను రూ.2.93 కోట్లకే కొన్నారు. మద్యం ముడుపుల సొమ్ముతో ఈ భూమిని కొన్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తాజా విచారణలో బయటపడింది. లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి(పెద్ద కుమారుడు) పేరు వచ్చేలా సీఎంఆర్ ఇన్‌ఫ్రా పేరిట 2023 ఏప్రిల్‌లో రిజిస్టర్ చేయించుకున్నారు. ఆ కంపెనీలో ఆథరైజ్డ్ సిగ్నేచర్ అ?థారిటీగా ఉన్న చిన్న కుమారుడు హర్షిత్ రెడ్డి కొనుగోలు లావాదేవీల డాక్యుమెంట్లపై సంతకాలు చేశారు. ఆదాయపు పన్ను శాఖకు లెక్క చెప్పాల్సి వస్తుందని.. కొనుగోలు చేసిన 2.93 ఎకరాల భూమిని 73.25 సెంట్ల చొప్పున 4 భాగాలుగా విభజించి 4 డాక్యుమెంట్లలో రిజిస్టర్ చేయించుకున్నారు. అర్చకుడి భార్యకు రూ.2.93 కోట్లు చెల్లించాలి. అయితే ఒక్కో డాక్యుమెంట్‌కు రూ.6 లక్షలు మాత్రమే సీఎంఆర్ ఇన్‌ఫ్రా ఖాతా నుంచి చెల్లించినట్లు చూపించారు. అర్చకుడి భార్య ఖాతాలోకి రూ.24 లక్షలు బదిలీ చేశారు. మిగిలిన సొమ్ము ఒక్కో డాక్యుమెంటుకు రూ.67.25 లక్షల చొప్పున.. 4 డాక్యుమెంట్లకు కలిపి మొత్తం 2.69 కోట్లకు రేణుకతో నాలుగు నోట్లు రాయించుకున్నారు. చెవిరెడ్డి బంధువులు, అనుచరులు, సన్నిహితులు, పొరుగింటి వ్యక్తులకు ఆమె అప్పు ఉన్నట్లు చూపించి, వారికి చెల్లించేలా ఒప్పందం చేయించుకున్నారు.

**16 మంది పేర్లతో 8 డొల్ల కంపెనీలు** దోచుకున్న సొమ్మును డొల్ల కంపెనీల ఆదాయంగా చూపించడంలో మాస్టర్ డిగ్రీ పొందిన జగన్ బాటనే... ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి అనుసరించారు. 16 మంది బంధువులు, అనుచరులు, సన్నిహితులను ఎంపిక చేసుకుని తన ఇంటి అడ్రస్ అయిన తుమ్మలగుంట చిరునామాతో ఏప్రిల్ 2021 నుంచి 2023 మధ్యలో లత ఆగ్రో సర్వీసెస్, శోభా డెవలపర్స్, జితేంద్ర ఇన్‌ఫ్రా, వినయ్ ఇన్‌ఫ్రా, హరీశ్ సర్వీసెస్, కుబ్రా డెయిరీ సర్వీసెస్, బీవన్ సర్వీసెస్, నవీన్ ఇన్‌ఫ్రా పేరిట 8 డొల్ల కంపెనీలు సృష్టించారు. వీటికి రేణుక బకాయి ఉన్నట్టు డాక్యుమెంటు రాయించుకున్నారు. వాటి ఖాతాల్లోకి రూ.33 లక్షల చొప్పున రూ.2.69 కోట్లు సీఎంఆర్ ఇన్‌ఫ్రా ఖాతా నుంచి జమ చేశారు. ఆమె బకాయి చెల్లించినట్లు ‘లెక్క’ సరిచేశారు. చెవిరెడ్డి మద్యం ముడుపుల సొమ్మును వైట్ మనీగా మార్చుకోవడానికే ఈ ఎత్తుగడ వేసినట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు.

**డ్రైవర్, పనోడూ...** డొల్ల కంపెనీలకు యజమానులు ఎవరా అని ఆరా తీసిన సిట్ అధికారులకు విస్తుపోయే విషయాలు తెలిశాయి. అక్రమ సొమ్మును సక్రమ సంపాదనగా చూపించుకోవడానికి చెవిరెడ్డి వేసిన ఎత్తుగడలో ఏకంగా తన డ్రైవర్, సహాయకుడు, బంధువులు, పొరుగింటి వారిని కంపెనీలకు యజమానుల్ని చేశారు. లిక్కర్ స్కామ్‌లో నిందితుడైన నవీన్ కృష?(ఏ-36)తో పాటు శిరీష అనే మరో మహిళ డైరెక్టర్లుగా నవీన్ ఇన్‌ఫ్రా ఏర్పాటైంది. మరో కంపెనీ లతా ఆగ్రోస్‌కు చెవిరెడ్డి మరదలు సునంద, బంధువు లత డైరెక్టర్లు. శోభా డెవలపర్స్‌కు పొరుగింట్లో ఉండే లోకేశ్ రెడ్డి, శోభారాణి యజమానులు. జితేంద్ర ఇన్‌ఫ్రా డైరెక్టర్లుగా చెవిరెడ్డికి సోదరుడయ్యే జితేంద్ర రెడ్డి, ఆయన తల్లి కుమారి ఉన్నారు. బీవన్ కంపెనీకి సన్నిహితుడు బీవన్ రెడ్డి,

## దామోదరం సంజీవయ్య జిల్లాగా కర్నూలు పేరు మార్చాలి: అభ్యుదయ దళిత సేవా సంఘం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య జిల్లాగా పేరు మార్చాలని మరియు ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కోరుతూ అభ్యుదయ దళిత సేవా సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదోని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వై. సాయిప్రసాద్ రెడ్డిని వారి కార్యాలయంలో కలసి, ఈ మేరకు రెండు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా, అభ్యుదయ దళిత సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలను గుర్తు చేస్తూ, ఆయన పేరును జిల్లాకు పెట్టడం సముచితమని అన్నారు. అలాగే, ఆదోని రెవెన్యూ డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. ఇది ప్రాంత అభివ ృద్ధికి దోహదపడుతుందని వారు వివరించారు.వారి విజ్ఞప్తిని స్వీకరించిన సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా డిమాండ్లను తాను ప్రభుత్వ ద ృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే, పశ్చిమ ప్రాంత అభివ ృద్ధి కోసం తాను నిరంతరం క ృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అభ్యుదయ దళిత సేవా సంఘం నాయకులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## తనిఖీలు నిర్వహించిన ఫుడ్ కమిషన్ సభ్యురాలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 12** : రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యురాలు గంగిమల్ల దేవి శుక్రవారం బండి ఆత్మకూరు మండలంలోని పలు పాఠశాలలను అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. అయ్యవారి కోడూరు గ్రామంలోని ఎంపీపీ ఎస్ స్పెషల్ స్కూల్ తో పాటు గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకి ఇచ్చే చిక్కీలు రాగి పిండి బెల్లం వంట పదార్థాల్లో వాడే దినుసుల నాణ్యతను పరిశీలించారు. రాగి పిండి చిక్కిలకు కాళ్లపరిమితి ఉందా లేదా అన్న విషయంపై క్షుణ?ంగా పరిశీలించి చూశారు. ఏ కోడూరు పాఠశాలలో తరగతి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం పథకాన్ని గురించి విచారించారు. భోజనం రుచిగా ఉందా లేదా అన్న విషయాలపై పిల్లలను గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత బండి ఆత్మకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట ఉండేవారు పిల్లలకు మెనూ ప్రకారం రుచికరమైన వంటలను అందివ్వాలని సూచించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనానికి పథకం సంబంధించి వంట ఉండే విధానాలను గురించి వంట వారిని గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోని అందరూ విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలోనే భోజనం చేసుకునే విధంగా చూసుకోవాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్ కు సూచించారు. ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి శుక్రవారం బండి ఆత్మకూరు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తారు అన్న సమాచారం అందరికీ ముందుగా తెలియడంతో అన్ని పాఠశాలలోనే వంట వండే నిర్వాహకులు ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఫుడ్ కమిటీ సభ్యురాలు దేవి పాఠశాలలను అంగన్వాడి సెంటర్లను సందర్శించి నిర్వహించిన ఈ సాధారణ తనిఖీలు ఉప విద్యాశాఖ అధికారులు శంకర ప్రసాద్, వెంకటరామిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు మోహన్ రెడ్డి, యశోద, జిసిడిఓ సువర్చల,ఏడి చౌడేశ్వరి అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతికి ఉద్దండ రాయునిపాలెంలో భారీ బహిరంగ సభ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం మరియు విశ్వకర్మ జయంతి సందర్భంగా ఈనెల సెప్టెంబర్ 17న ఉద్దండ రాయునిపాలెంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కర్నూలు జిల్లా విశ్వకర్మ సంఘాలు, కులవ ృత్తుల వారు, శిల్పకారులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, స్వర?కారులను కోరారు.ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రథసారథి శ్రీ పి.వి.ఎన్. మాధవ్ మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రంగుల గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కర్నూలులోని బీజేపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీజేపీ ఓబీసీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చామకూర వీరప్ప, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయుడు, విశ్వకర్మ ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర నాయకులు సోమయాచారి, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు మదనమోహన ఆచారి, బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు తేజం తదితరులు పాల్గొన్నారు.

## దొర్నిపాడు లోప్రశాంతంగా యూరియా పంపిణీ





**దొర్నిపాడు సెప్టెంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు రైతు భరోసా కేంద్రం నందు శు క్రవారంమండల వ్యవసాయ అధికారినిప్రమీల ,వ్యవసాయ సిబ్బంది వారిఆధ్వర్యంలో రైతులకు యూరియాను ప్రశాంతంగా పంపిణీ చేసేట్లు వ్యవసాయ అధికారిని తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సహకారంతోపోలీసుల సమక్షంలో పట్టాదారు పాసు పుస్తకంకలిగిన ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు, మొత్తం 532 బస్తాల యూరియాను 266 మంది రైతులకు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు యూరియా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జొన్న పంట సాగు సమయానికి మరల వస్తుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## బీఎస్ఎన్ఎల్ సేవలు అందించడంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలి...ఎంపీ బస్తిపాటి నాగరాజు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఒడిశా రాష్ట్రం లో మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుద ృష్టికి తీసుకెళ్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు నగరంలోని బీఎస్ఎన్ఎల్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ (టెలికామ్ అడ్వైసరీ కమిటీ ) టీ.ఏ.సీ మెంబెర్స్ సమావేశం లో ఆయన పాల్గొన్నారు.. సమావేశంలో భాగంగా బీఎస్ఎన్ఎల్ లో నెలకొన్న సమస్యలు, బీఎస్ఎన్ఎల్ అభివ ృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు... అనంతరం ఎంపీ మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ సేవలను అందించడంలో జిల్లాను అగ్రగామిగా నిలిపెందుకు అధికారులు క ృషి చేయాలని కోరారు.. బీఎస్ఎన్ఎల్ లో ఏ సమస్యలు ఉన్నా తన ద ృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి క ృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ జి. రమేష్ గారు ,డిప్యూటీ జనరల్ మేనేజర్ కె .రాజేశ్వర రావు , ఏజీఎం పి. శ్రీనివాసరావు , టీ.ఏ.సీ మెంబర్లు మరియు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు..

## బీసీలకు ఎన్నికల హామీలు నెరవేర్చాలి: బీసీ సంక్షేమ సంఘం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, అలాగే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పిలుపు మేరకు, బీసీ సంఘాల నాయకులతో కలిసి కర్నూలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన అధికారి శివరాముడికి ఆయన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా, బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వెనుకబడి ఉందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీలకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని, చట్టసభలు, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులలో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే, ఇప్పటివరకు ఆ హామీల ఊసే లేదని అన్నారు.

**కులగణన పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించాలి.** స్థానిక సంస్థల ఎన్నికల గడువు సమీపిస్తున్నందున, ప్రభుత్వం వెంటనే కులగణనను పూర్తి చేయాలని ఆయన కోరారు. కులగణన లేకుండా స్థానిక సంస్థల నియోజకవర్గాలను ఎలా విభజిస్తారని ప్రశ్నించారు. ఏప్రిల్ తర్వాత ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించే వీలున్నందున, ఈలోపు రాష్ట్రవ్యాప్తంగా కులగణన పూర్తి చేసి, బీసీలకు వారి జనాభా ప్రకారం స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ బాబు మాట్లాడుతూ, రాజ్యాంగ, న్యాయపరమైన చిక్కులను అధిగమించి, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలైన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల సాధికారత కోసం బీసీ సబ్ ప్లాన్ రూపొందించి, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరారు. అలాగే, అమరావతిలో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేల స్మ ృతివనాన్ని దేశం గర్వించే విధంగా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు వాడాల నాగరాజు, నాగార్జున గౌడ్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దుపెంట అంజి, బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దామోదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామజల చెరువును పరిశీలించిన సబ్ కలెక్టర్ భరద్వాజ్
### మున్సిపల్ కమిషనర్ కృష్ణ





**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 13** ఈ ఏడాది అధిక వర్షాలు వల్ల ఆదోనిపట్నంలో ఉన్నటువంటి రామజల చెరువును శుక్రవారం సబ్ కలెక్టర్ భరద్వాజ్ మున్సిపల్ కమిషనర్ క ృష? అధికారులతో కలిసిపరిశీలించారు చెరువు పునరుద్ధరణ పనులు, పరిసరాల పరిశుభ్రత పై చూసినలు చేశారు. చెరువులో నీటి నిల్వ , కాలువలు శు భ్రత అంశాలను ఒకసారి స మిక్షించారు ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు గోపీనాథ్, రామ్మూర్తి, ఉపతాసిల్దార్ పెద్దయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు చెరువు పనులను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి - ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి
### మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్-డే



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పాణ్యం నియోజకవర్గం, మాధవి నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్-డే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు అన్ని మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా విన్నారు.ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే చరిత రెడ్డి గారు, వాటిలో తక్షణమే పరిష్కరించదగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. మిగిలిన సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారించి, నిరీ?త కాలవ్యవధిలో వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఈ గ్రీవెన్స్-డే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. గ్రీవెన్స్-డే లో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## నంద్యాలలో కుక్కల వల్ల. దోమల బెడద వల్ల ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు .
### పట్టించుకోని మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు. సిపిఐ .




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలో వీధి కుక్కల వల్ల దోమల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ. తెలియజేశారు.

అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ కనపడిన వారిని కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నవి. వార్డులలో ప్రజలు తమ ఇండ్లకు పోవాలంటే వాహనదారులను పాదచారులను పరిగెత్తిస్తూ ఉంటాయి కింద పడుతూ గాయాలు అవుతుంటారు. మహిళలను వ ృద్ధులను చిన్నపిల్లలను విచక్షణారహితంగా కరుస్తూ ఉంటాయి. దీనిపైన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు పివి నగర్ దగ్గర డంపింగ్ యార్డ్ లో కుక్కల కుటుంబ నియంత్రణ కు ఆపరేషన్ హాల్ నిర్మించడం జరిగింది. కోటి రూపాయలకు పైగా ఖర్చు పెట్టడం జరిగింది కానీ అది ఇప్పుడు నిరుపయోగంగా ఉంది. అదేవిధంగా వార్డులలోనీ కాలువలలో పూడికలు తీయక దోమలు వ ృద్ధి చెంది అక్కడి వారిని కుట్టి డెంగ్యూ మలేరియా వ్యాధులతో అల్లాడుతూ ఉంటారు. తూతూ మంత్రంగా మున్సిపల్ అధికారులు ఫాగింగ్ నిర్వహించడం జరుగుతుంది. మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలతో పన్నులు చెల్లించుకుంటారు కానీ అక్కడి సమస్యలు పట్టించుకోరు. ప్రజా ప్రతినిధులు కూడా చొరవ చూపరు. పట్టణ ప్రజలు దోమలతో కుక్కలతో అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ సమస్యలు పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని అన్నారు .

## ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఐన "ప్రజా దర్బార్ "లో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## రెండు పోలీస్ స్టేషన్లలో 32 వాహనాలు స్వాధీనం: లక్షల విలువైన చోరీ సొత్తు పట్టివేత

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలోని రెండు టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీకి గురైన వాహనాలను పోలీసులు రికవరీ చేశారు. గద్వాల జిల్లాకు చెందిన నిందితుడు జయంత్‌ను అదుపులోకి తీసుకోవడం ద్వారా, పోలీసులు రూ. 16 లక్షల విలువైన 32 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, కర్నూలు 2వ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ జరిగింది. వాహనాల దొంగతనాలకు సంబంధించి చాలా రోజులుగా దర్యాప్తు జరుగుతోంది. పక్కా సమాచారంతో పోలీసులు గద్వాల జిల్లాకు చెందిన జయంత్‌ను అరెస్ట్ చేశారు. అతని నుంచి 32 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాహనాల విలువ సుమారు రూ. 16 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని చోరీలకు సంబంధించి నిందితుడిని విచారిస్తున్నారని వారు తెలిపారు.



# ఖచ్చితమైన రోగ నిర్ధారణకు, పాథాలజీ కీలకం:





## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్

## వైద్య పరిశోధనలకు ప్రభుత్వం ప్రాధాన్యత - ఏపీ పాత్‌కాన్ 2025లో వెల్లడి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఖచ్చితమైన రోగ నిర్ధారణకు, సమర్థవంతమైన చికిత్స ప్రణాళికలకు పాథాలజీ అత్యంత కీలకమని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ ఉదౌటించారు. అందుకే వైద్య రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. యువ వైద్యులు కొత్త పద్ధతులను నేర్చుకునేందుకు ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

శుక్రవారం కర్నూలు మెడికల్ కాలేజీలో "ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాథాలజీ అండ్ మైక్రో బయాలజీ" (ఐఏపీఎం) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే "ఏపీ పాత్‌కాన్ 2025" ను ఉపకులపతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైద్య విద్యలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు ప్రవేశపెడుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం క్వాంటం టెక్నాలజీ వైపు ద ృష్టి పెట్టిందని వివరించారు.

**పాథాలజీ రిపోర్ట్స్ ప్రాధాన్యత**

ఈ కానారేన్స్‌కు ఐఏపీఎం అధ్యక్షురాలు డాక్టర్ నీరజ మైరెడ్డి అధ్యక్షత వహించారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ఒ% హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వ్యాధుల చికిత్సలో పాథాలజీ విభాగం అందించే నివేదికలు కీలకమైనవని అన్నారు. యువ వైద్యులు కొత్త ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు.కేఎంసీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ హరిచరణ్ మాట్లాడుతూ, రోగులకు సర్జరీ చేయాలన్నా, చికిత్స అందించాలన్నా పాథాలజీ వైద్యుల సహకారం తప్పనిసరి అని తెలిపారు. వారి నివేదికల ఆధారంగానే ఖచ్చితమైన వైద్య సేవలు అందుతాయని అన్నారు.

**సదస్సు ప్రాముఖ్యత** ఏపీ పాత్‌కాన్ ఆర్గనైజింగ్ చైర్మన్, పాథాలజీ విభాగపు అధిపతి డాక్టర్ బాలీశ్వరి మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి సదస్సును కేఎంసీలో నిర్వహించడం తమకెంతో సంతోషాన్నిచ్చిందని చెప్పారు. ఈ మూడు రోజుల కానారేన్స్‌కు రాష్ట్రంలోని వివిధ మెడికల్ కళాశాలలు, ప్రముఖ సంస్థల నుంచి వచ్చిన సీనియర్ వైద్యులు, పరిశోధన రంగంలో వచ్చిన నూతన ఆవిష్కరణలు, కీలక అప్‌డేట్‌ల గురించి వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వీసీ డాక్టర్ ఏ.వి. కృష?మరాజు, ఐఏపీఎం సెక్రటరీ డాక్టర్ మారుతి, ఐఏపీఎం అబ్జర్వర్ డాక్టర్ శ్రీనివాసులు, ట్రెజరర్ డాక్టర్ కుమార్ రాజు, విభాగాధిపతి డాక్టర్ పి.వి. రమణ బాబుతో పాటు పలువురు ప్రొఫెసర్లు, అసిస్టెంట్లు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుని నకిలీ పట్టాలు జారీ: ఇద్దరు రెవెన్యూ అధికారులపై లోకాయుక్త చర్యలు

## ఒకరికి ఒక సంవత్సరం జీతంలో కోత, మరొకరికి రెండు ఇంక్రిమెంట్లు నిలిపివేత



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అవినీతికి పాల్పడిన ఇద్దరు రెవెన్యూ అధికారులపై ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కఠిన చర్యలు తీసుకుంది. లంచం తీసుకుని నకిలీ ఇంటి స్థల పట్టాలను జారీ చేసిన అప్పటి కల్లూరు మండల తహసీల్దార్ టి. అంజనా దేవి, గ్రామ రెవెన్యూ అధికారి (%౨=ూ%) కె.ఎల్. వరప్రసాదరావులపై ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకుంది.

**సంఘటన వివరాలు**కర్నూలు జిల్లాకు చెందిన ఫిర్యాదుదారు వి. మురళీధర్ రెడ్డి, అప్పటి కల్లూరు తహసీల్దార్ టి. అంజనా దేవి, మరియు లక్ష్మీపురం గ్రామ వీఆర్‌ఓ కె.ఎల్. వరప్రసాదరావు కలిసి దుపాడు గ్రామంలోని సర్వే నెం.15/4లో రూ.4 లక్షల లంచం తీసుకుని చట్టవిరుద్ధంగా నకిలీ పట్టాలు ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థలో ఫిర్యాదు (నెం.795/2021/బి1) చేశారు.

**విచారణ మరియు శిక్ష** ఈ ఫిర్యాదుపై ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త పి. రజని విచారణ జరిపి ఉత్తర్వులు జారీ చేశారు. లోకాయుక్త ఆదేశాల మేరకు, భూపరిపాలన ప్రధాన కమీషనర్ మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కర్నూలు జాయింట్ కలెక్టర్ ద్వారా విచారణ నిర్వహించారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో, ఇద్దరు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు.ఈ చర్యల్లో భాగంగా, మాజీ తహసీల్దార్ శ్రీమతి టి. అంజనా దేవికి ఒక సంవత్సరం పాటు వేతన శ్రేణి తగ్గింపు విధించారు (పింఛన్‌పై దీని ప్రభావం ఉండదు). అలాగే, మాజీ వీఆర్‌ఓ కె.ఎల్. వరప్రసాదరావుకు రెండు వార్షిక వేతన ఇంక్రిమెంట్లు నిలిపివేశారు.

**లోకాయుక్త నిబద్ధత** ప్రభుత్వం ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకున్నందున, ఉప లోకాయుక్త ఫిర్యాదును మూసివేసింది. ఈ కేసుతో లోకాయుక్త తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుంది. పౌరుల ఫిర్యాదులను పరిష్కరించడంలోనూ, ప్రజా పరిపాలనలో జవాబుదారీతనాన్ని నిర్ధారించడంలోనూ లోకాయుక్త సంస్థ తన నిబద్ధతను పునరుదాటించింది.

# బొల్లవరంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన



**మహానంది ,పల్లె వెలుగు** మహానంది మండలం బొల్లవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై శుక్రవారం నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ డీ ఎన్ .ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..పిల్లలు బయట ఎలా ప్రవర్తించాలి, అపరిచితుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు.అత్యవసర సమయంలో డయల్ 100కి ఫిర్యాదు చేయాలన్నారు. మహిళల సంరక్షణ, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, బాలికలపై లైంగిక వేధింపులు, బాలికల భద్రత, 112 తదితర అంశాలను వివరించారు. అమ్మాయిలకు నంద్యాల శక్తి టీం అండగా ఉంటుందని ఈవ్ టీజింగ్ ద్వారా ఇబ్బందులు ఎదురైతే తమను ధైర్యంగా సంప్రదించాలని బాధితురాలు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. విద్యార్థునులకు ఆపద కలిగితే ఎవరిని పిలవాలి అనే సందేహాలు వస్తూ ఉంటాయని, ఆపద కలిగితే వెంటనే పోలీసుల సమాచారం ఇస్తే క్షణాల్లో సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ప్రతి ఒక్కరు తమ ఫోన్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుల్లు వెంకటేశ్వర్లు, రఫీ, మహిళా పోలీస్ స్నేహలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గ్రామాల్లోని అన్ని సబ్ స్టేషన్లలో 5 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శనివారం విద్యుత్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లోని అన్ని సబ్‌స్టేషన్లలో విద్యుత్ పనుల మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అదేవిధంగా రైతులకు రాత్రి 12 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు త్రీఫేస్ లైన్ విద్యుత్ ఉంటుందన్నారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వాహన మిత్ర 25000 ఇవ్వాలి - ఏఐటియుసి డిమాండ్ .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వాహన మిత్ర 25 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక హక్కులరిస్తున్న జీవో నెంబర్ 21,31 రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య , ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమన శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు అన్నారు.శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో సుంకయ్య మాట్లాడుతూ శ్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు వలన ఆటో కార్మికుల జీవనం రోడ్డులో పడిందని గిట్టుబాటు కాక ఆటోల బ్యాంకు ఈఎంఐలు కూడా కట్టుకోలేని పరిస్థితిలో కుటుంబ పోషణ కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటితోపాటు ఆటో కార్మికుల పైన అనేక పెనాల్టీలు రోడ్ టాక్స్ పోలీస్ ఆర్టీవోల ఇబ్బందులు తట్టుకోలేక తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు భాగంగా అసంఘటితరంగా కార్మికులైన ఆటో కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్య వైద్యం ప్రభుత్వమే స్థలం ఇచ్చి పక్కా గ ృహాలు నిర్మించి ఇవ్వాలని ఆటో కోసం తీసుకున్న ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకు లోన్స్ అప్పులన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వాహనాలకు ఎఫ్సీ చేసే అధికారం ప్రవేట్ ఏజెన్సీలకు రద్దుచేసి ప్రభుత్వమే వాహనాల పర్మిట్ చెకప్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలతో ఇప్పటికైనా చర్చించి పరిష్కరించకపోతే ఈనెల 15వ తేదీన ఆటో కార్మికులు రోడ్లమీదకు వచ్చి ఆందోళనకు సిద్ధమవుతున్నారని ఈ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక తెలియజేశారు. ఈ సమావేశంలో ఆటో కార్మిక నాయకులు బండి శ్రీనివాసులు, చౌదరి, శ్రీనివాసులు, బాల వెంకటేశ్వర్లు, గోకారి, జిలాని, సుశీలమ్మ పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి

## పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో కమిషనర్ పి. విశ్వనాథ్

## ఎల్ఆర్‌యస్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు, చార్జిషీట్లు తప్పనిసరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో "ఓపెన్ ఫోరం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దీరికాలంగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించేందుకు, సమన్వయ లోపం వల్ల జాప్యం జరగకుండా, ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా తక్షణ సేవలు అందించడానికి ప్రతి శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం ప్లానింగ్ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడుతూ %-- ఎల్ఆర్‌యస్ పథకం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి ప్లానింగ్ కార్యదర్శి తన సచివాలయ పరిధిలో ప్రతిరోజూ పర్యటించి అక్రమ నిర్మాణాలను గుర్తించి, చార్జిషీట్లు దాఖలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. అనధికారిక లేఅవుట్లను ఎల్ఆర్‌యస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించాలని సూచించారు. సి డి వేస్ట్ మేనేజ్మెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించి, నిర్మాణదారులకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు.అదేవిధంగా ఎల్‌టిపిలతో కూడా కమిషనర్ చర్చించి, ప్లానింగ్ కార్యదర్శులతో సమన్వయాన్ని బలోపేతం చేయడం, ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించడం పై ద ృష్టి సారించారు. ఓపెన్ ఫోరంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త కనకదాసు విగ్రహ ధ్వంసం దుర్మార్గం వారిపై చర్యలు తీసుకోవాలి.. కురువ కులస్తుల డిమాండ్..








**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల బిలకల గూడూరు కురువ కులస్తుల ఆరాధ్య దైవం కులువల జాతికి వన్నెతెచ్చిన శ్రీ భక్త కనకదాసు విగ్రహం ధ్వంసం చేయడం దారుణమని అత్యంత దుర్మార్గమని గడివేముల మండల కురవ కమిటీ సంఘం తీవ్రంగా ఖండించారు. పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని బిలకల గూడూరు గ్రామం లోని కురువ సంఘం కమిటీ కార్యాలయంలో శుక్రవారం నాడు గడివేముల మండల కురవ కమిటీ సంఘం వారు రెండు రోజుల క్రితం జరిగిన శ్రీ భక్త కనకదాసు విగ్రహ ధ్వంసానికి నిరసన తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో కురువల ఆరాధ్య దైవం కురువ కులస్తుల జాతి కి వన్నెతెచ్చిన శ్రీ భక్త కనకదాసు విగ్రహం చెయ్యి విరగగొట్టి ధ్వంసం చేయడం చాలా దారుణం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఆ గ్రామంలో ఒకరిపై ఒకరికి ఏమైనా వ్యక్తిగత ద్వేషాలు ఉంటే వ్యక్తిగతంగా చూసుకోవాలి కానీ భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండే మహనీయుల విగ్రహాలు ధ్వంసం చేయడం చాలా సిగ్గుచేటని తీవ్రంగా ఖండించారు. శ్రీ భక్త కనకదాసు విగ్రహం ధ్వంసానికి కారకులైన వారిని గుర్తించి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల కురువ సంఘం అధ్యక్షుడు రామస్వామి(ఎంపీటీసీ), ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం డైరెక్టర్ యుగంధర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కే పాపారాయుడు, కురువ సంఘం నాయకులు మొగిలి శ్రీనివాసులు, పెసర వాయి విశ్వం, బూజనూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, లింగన్న, పకీరయ్య, బిలకల గూడూరు గ్రామం కొత్త వెంకటేశ్వర్లు, పోతురాజు వెంకటస్వామి, పెద్ద వెంకటరాముడు, మండలంలోని ఆయా గ్రామాల కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రైతు లేనిది రాజ్యం లేదు అనేది మాట మాత్రం రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఈడ్చిన సేద్యం బాగుపడింది లేదు



**వేంపల్లి సెప్టెంబర్ 12 పల్లె వెలుగు** వేంపల్లి మండల పరిధిలోని చింతలమడుగు పల్లి గ్రామంలో గంగిరెడ్డి అనే రైతు పొలంలొ ఉల్లిపంటను పరిశీలించిన... రాజ్యసభ మాజీ సభ్యులు తులసి రెడ్డి, పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు..

**రాజ్యసభ మాజీ సభ్యులు తులసి రెడ్డి కామెంట్స్...**

**రైతు లేనిదే రాజ్యం లేదు...** రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఈడ్చిన సేద్యం బాగుపడింది లేదు..

కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఏడుస్తున్నారు..ఉల్లి పంటకు ధర లేక రైతులు అల్లాడుతున్నారు.. కింటాకు మూడు వేల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి పంటను కొనుగోలు చేయాలి... గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలలో ఉల్లి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.. పులివెందుల నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజ్ గిడ్డంగిని ఏర్పాటు చేయాలి.. ఫ్రూట్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయాలి.. పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ధ్రువ కుమార్ రెడ్డి కామెంట్స్..ఉల్లి పంటకు ధరలు లేక రైతులు పంటను కోయలేని పరిస్థితిలో ఉన్నారు..

**ఉల్లి రైతుకు కనీస మద్దతు ధర కల్పించాలి..** చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన రైతుల కళ్ళల్లో కన్నీరే కనబడుతున్నాయి.. సాఫ్ట్వేర్ రంగం పైన ఉన్న ద ృష్టి రైతులపై చంద్రబాబుకు లేదు.. పులివెందుల నియోజకవర్గానికి దరిద్రం పట్టింది.. రైతుల గురించి కూటమి నాయకులు మాట్లాడటం లేదు.. జగన్ అసెంబ్లీ కి వెళ్లి పులివెందుల ప్రజల సమస్యలను తెలియజేయాలి..ప్రజల సమస్యలను ప్రశ్నించడం చేతకాకపోతే పదవులకు రాజీనామా చేయండి..రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి కారణం కూటమి ప్రభుత్వమే..రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది..ఉల్లి పంటకు మద్దతు ధర ప్రభుత్వం కల్పించాలి. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులురెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి,ఉత్తన్న,నాగరాజు,బండారు వెంకటేష్,వినయ్,బద్రీనాథ్,రాఘవయ్య,ఉల్లి రైతులు గంగిరెడ్డి తదితరులు

# దాతల సహకారాలు మరువలేనివి




**మహానంది, పల్లె వెలుగు** దాతల సహకారాలు మరువలేనివి అని గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గోపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జక్కుల కుటుంబం ఆధ్వర్యంలో టీచర్స్ డే నిర్వహించారు. అనంతరం పాఠశాలలో 5 సంవత్సరాల పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. జక్కుల కుటుంబం వారు పాఠశాల అభివ ృద్ధికి చేయూత అందించడం, ప్రతి సంవత్సరం మండల టాపర్స్ కు నగదు బహుమతిని అందించి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు సత్య ప్రకాష్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వ ృత్తి మహోన్నతమైనదని విద్యార్థుల వారి భవిష్యత్తును తీర్చిదిద్ది, ఉన్నతమైనటువంటి పౌరులుగా తీర్చే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు.ఈ కార్యక్రమంలలో జక్కుల చిన్న రంగయ్య, వాణి, దొరసామి, ధనరాజ్, మహిళా పోలీస్ అరుణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 12:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం బండి ఆత్మకూరు తాసిల్దారుకు మెమోరాండం సమర్పించారు. నాలుగు డిఏల విడుదలకై సిపిఎస్ రద్దు ఐ ఆర్ ప్రకటన, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డు పరిమితి పెంపుకై అసెస్మెంట్ బుక్లెట్ విధానం రద్దు తోపాటు వివిధ సమస్యల పరిష్కారాల కొరకు బండి ఆత్మకూరు మండల తహసిల్దార్ పద్మావతమ్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి శివయ్య జిల్లా ఉపాధ్యక్షులు జి మధు, దస్తగిరి బాషా,అబ్రహం, రామచంద్రరాజు, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 12:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన దూదేకుల మధు అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం గడ్డి మందు తాగి ఆస్పత్రి పాలయ్యాడు. గ్రామస్తుల కథనం మేరకు దూదేకుల మధు గ్రామంలోని సచివాలయానికి సమీపంలో గడ్డి మందు సేవించి అక్కడే పడిపోయాడు. ఈ విషయాన్ని గుర్తించిన అతని బంధువులు చికిత్స నిమిత్తము నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో దూదేకుల మధు చికిత్స పొందుతున్నాడని గ్రామస్తులు తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించండి.




## అధికారుల విధులు పట్ల సమయపాలన పాటించాలి. ఆస్పిరేషనల్ బ్లాక్ పై ప్రత్యేకమైన దృషి సారించాలి. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్12 అధికారుల విధులు పట్ల సమయపాలన పాటించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం హొళగుంద మండలం ఎంపీడీవో కార్యాలయంలో మండల కేంద్రం గ్రీవెన్స్ సందరరేగా ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందరరేగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... హొళగుంద మండల స్థాయి ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మెత్తం 35 అర్జీలు వచ్చాయని తెలిపారు. హొళగుంద మండలం పనిచేస్తున్న ఉద్యోగస్తులు, అధికారులు సమయపాలన పాటించడం లేదని తరచుగా వార్త పత్రికలలో వస్తున్నాయి. వీటిపై అధికారులు పద్ధతి మార్చుకోవాలని లేకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మరి కొద్ది రోజుల్లో బన్ని ఉత్సవాలు సంబంధించిన ప్రక్రియ మొదలవుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, హెచ్చరించారు.

జిల్లాలో ఆస్పిరేషనల్ బ్లాక్ మూడు మండలాలు ఎన్నిక కాగా రెండు పత్తికొండ డివిజన్ మరియు ఆదోని డివిజన్లో హొళగుంద ఏర్పాటు అయిన విషయం తెలిసిందే మొదటి ఫేస్ లో రెండు మండల కంటే తక్కువ స్థాయిలో ప్రతిభ కనబరిచారని రెండవ విడతలో అటువంటి సమస్యలు రాకుండా ఇచ్చిన సూచీకలలో వందశాతం ప్రతిభ కనబరచాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ తిమ్మక్క, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, డిప్యూటీ డీఈవో వెంకటరమణ రెడ్డి, తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో విజయ లలిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పొంగి ప్రవహిస్తున్న వేదావతి నది



హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్12 కర్ణాటకలో కురిసిన వర్షాలకు మండలంలోని వేదావతి నది పొంగి ప్రవహిస్తోంది. హొళగుంద మండలం మార్లమడికి వద్ద వేదావతి నది ఉధృతరూపం దాల్చింది. గురువారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి శుక్రవారం ఉదయం నుంచి వరద నీరు వంతెనపై నుంచి ప్రవహిస్తోంది. దీంతో కరా?టక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రవాణా నిలిచిపోయింది.

## కాకనూరులో ఫ్రైడే ఫ్రైడే



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 12 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాకునూరు గ్రామంలో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. మలేరియా హెల్త్ అసిస్టెంట్ చక్రవర్తి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వాడుకలో లేని గచ్చులలోని నీటిని తొలగించారు. వాడు కలరులేని టైర్లలో నీటిని తొలగించారు. వాడని పాత గచ్చులలో నీ టిని తొలగించారు. ఈ సందరరేగా హెల్త్ అసిస్టెంట్ చక్రవర్తి ప్రజలతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ను మనమే ప్రధమ బాధ్యతగా గుర్తించి మసలుకోవాలని సూచించారు. గుంతలు గుంతలుగా నిలువ ఉన్న నీటిలో వేస్ట్ ఆయిల్ ను వేయించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ విషయాన్ని తరచూ ఆచరించాలని ప్రజలకు సూచించారు. వాడని రోడ్డు గచ్చులు నిలువ ఉన్న నీటిలో అభేట్ సొల్యూషన్ వేయించి డెంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధులను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాల సీజన్ కాబట్టి తాగునీరు కలుషితమవుతుందని తాగునీటిని కాచి చల్లారాక వడబోసి తాగాలని ఆరోగ్య విద్యను గురించి కూడా మలేరియా హెల్త్ అసిస్టెంట్ చక్రవర్తి వివరించారు.

## పెద్ద తుంబలం గ్రామంలో 1, 2 వార్డుల్లోనే ప్రభుత్వ రేషన్ బియ్యం సరఫరా చేయాలి

### సిపిఎం నాయకులు సచివాలయం ముందు ధర్నా




ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 13 ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి స్థానికంగానే ప్రభుత్వ రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నారని, కానీ ఈ మధ్యనే 1-2 వార్డులలో కాకుండా డీలర్ తన సొంత ఇల్లు ఉన్న దొడ్డిగేరి ప్రాంతంలో రేషన్ బియ్యం సరఫరా చేయడం వలన ఈ ఒకటి, రెండు వార్డులలో నివసించే ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని, కావున ప్రభుత్వం ఒకటి, రెండు వార్డులలోనే ప్రభుత్వ రేషన్ బియ్యం దుకాణం ఏర్పాటు చేయాలని స్థానిక సచివాలయంలో వెలేేర్ అసిస్టెంట్ గారికి సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో ప్రజలువినతిపత్రం అందజేయడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా స్థానికంగా ఒకటి రెండు వార్డులలోనే ప్రభుత్వ రేషన్ దుకాణం ఉండేదని, ఈ మధ్యనే వేరే ప్రాంతానికి మార్చడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని, కావున ప్రభుత్వం వెంటనే ఒకటి రెండు వార్డులలోనే ప్రభుత్వ రేషన్ బియ్యం దుకాణం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు కాజా, ఒకటి, రెండు వార్డులలో నివాసం ఉంటున్న ప్రజలు పాల్గొన్నారు.

## అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాం.. రాష్ట మంత్రి టీజీ భరత్

### ధర్వేశ్ ఖాద్రి మసీదును సందర్శించిన మంత్రి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అన్ని మతాలను తాను సమానంగా గౌరవిస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని పదవ వార్డులో ఆధునికరించిన ధర్వేశ్ ఖాద్రి దర్గాను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సందర్శించారు. ఈ సందరరేగా స్థానిక నాయకులు మహబూబ్ ఆధ్వర్యంలో మసీదు కమిటీ ప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందరరేగా మసీదులో విద్యను అభ్యసించే విద్యార్థులకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా సైకిల్స్ ను అందజేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మసీదును ఆధునికరించిన నేపథ్యంలో మసీదు కమిటీ ప్రతినిధులను అభినందించారు. ఈ సందరరేగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కుల, మతాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. అందరినీ కలుపుకొని పోతున్నా... కొందరు తమను కమ్యూనల్ గా ప్రచారం చేస్తారని.. అలా చెప్పిన వారి వ్యాపారాల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఉంటారని చెప్పారు. తమ సంస్థలో అన్ని సామాజిక వర్గాల వారు ఉంటారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, వారి ఆశీస్సులు నిరంతరం తమపై ఉండాలని ఆకాంక్షించారు. తాము అందరినీ కలుపుకొని కర్నూలు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో అల్లాహ్ దయతో మీరందరూ గత ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించారని, భవిష్యత్తులో ఇదే సహకారం అందించాలని చెప్పారు. మంత్రిగా ఎన్నికై 15 నెలలు గడుస్తుందని ,ఈ 15 నెలల కాలంలో కర్నూల్ నగరంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. తాము సాధ్యమైతే సహకారం అందిస్తామని ఇతరుల మాదిరి మసీదు కమిటీల్లో, ఇతర అంశాల్లో తల దూర్చమని వివరించారు. తాము మొదటి నుంచి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, తమతో ఉన్నవారు కూడా తమ ఆలోచనలను పంచుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. తాము ఎవరికైనా సహాయం చేస్తే అందులో వచ్చిన లాభాలను వారు కూడా సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని, ఇది మంచి పరిణామం అని చెప్పారు. మహబూబ్ ఆధ్వర్యంలో ధర్వేశ్ ఖాద్రి మసీద్ ను చక్కగా ఆధునికరించారని తెలిపారు. అలాగే మహమ్మద్ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ ప్రతినిధులు కూడా చక్కటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే ఈ మసీదుకు బాడీ ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ ను మరింత అభివృద్ధి చేసి పేద ముస్లింలకు సహాయం చేసే విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు. అనంతరం మసీదు కమిటీ ప్రతినిధి మహబూబ్ తదితరులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కుల మతాలకతీతంగా సేవలు అందించడంలో టీజీవి కుటుంబం అందరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గత 15 నెలల కాలంలో కర్నూల్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రానున్న కాలంలో కర్నూలు మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీలో రాష్ట స్థాయి ఎస్ .జి.ఎఫ్ పోటీలకు రుద్రవరం మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక.

రుద్రవరం.పల్లె వెలుగు :సెప్టెంబర్ 10 న కర్నూలు జిల్లాలో జరిగిన ఎస్ .జి.ఎఫ్ ఆర్చరీ లో జిల్లా స్థాయి పోటీలలో రుద్రవరం మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో పోటీల క్రింది విద్యార్థులు

అండర్ %--% 19 విభాగంలో: సుప్రజ, ఆచ్చర్య...

అండర్ %--% 17 విభాగంలో: రాఘవేంద్ర, అలేఖ్య, లక్ష్మి కళ్యాణి వీరు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు ను విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



## ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని -జక్కుల దొరస్వామి



మహానంది. సెప్టెంబర్ 12 . (పల్లె వెలుగు ): మహానంది మండలం గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మల్లికార్జున ఆధ్వర్యంలో జక్కుల కుటుంబం వారి సహకారంతో టీచర్స్ డే నిర్వహించారు.పాఠశాలలో ఐదు సంవత్సరములు సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను శాలువా పూలమాల తో ఘనంగా సత్కరించారు .మల్లికార్జున మాట్లాడుతూ జక్కుల కుటుంబం వారు పాఠశాల గ్రౌండ్ను చదును చేయించి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడం, మైక్ సెట్ ను అందించడం, ప్రతిఏటా మండల టాపర్స్ కు నగదు బహుమతిని అందించి పాఠశాల అభివృద్ధికి పాటుపడడం మాకు గర్వకారణం అని అన్నారు.ఈ సందరరేగా జక్కుల దొరస్వామి మాట్లాడుతూ రాధాకృష?న్ గొప్ప మేధావి నిరంతర పాటకుడు అత్యున్నత పదవులు అలంకరించినటువంటి ఆదర్శమూర్తి అని అన్నారు.అంతేకాకుండా ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని విద్యార్థులను వారి భవిష్యత్తును తీర్చిదిద్ది వారిని ఉన్నతమైనటువంటి పౌరులుగా తీర్చే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. యు టి ఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఆదర్శవంతంగా చేసుకొని ఉన్నత విలువలు నేర్పి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు గురువుల మాట బంగారు మాట అని వాటిని అమలు చేసి జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కుల చిన్న రంగయ్య పి వాణి జక్కుల దొరసామి జక్కుల ధనరాజ్ యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు సత్య ప్రకాష్ విజయ జక్కుల కనకరాజు జక్కుల యోసేపు మహిళా పోలీస్ జక్కుల అరుణ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ.



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో 11 రోజులపాటు కామేశ్వరీదేవి అమ్మవారి అలంకరణల కోసం పట్టువస్త్రాలను సమర్పణ చేశారు. శుక్రవారం హైదరాబాద్ కు చెందిన దాతలు వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మీ దంపతులు ఆలయానికి చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనల అనంతరం అలంకార మండపంలో ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, వేదపండితులు రవిశంకరఅవధాని, హనుమంతరాయశర్మ, ఉప ప్రధానార్చకులు శంకరయ్య, ప్రకాశంశర్మ, జనార్ధన్ లకు అందజేశారు. వేద పండితులు రవిశంకర అవధాని మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుంచి హైదరాబాద్ కు చెందిన దాతలు వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మీ దంపతులు సంప్రదాయబద్ధంగా మహానంది క్షేత్రంలో జరిగే ఉత్సవాలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్.సి హాస్టల్ ను పునఃప్రారంభించండి

### ప్రభుత్వ భవనం ఉన్న..పట్టించుకోని అధికారులు.. ఎస్ఎఫ్ఐ నాయకులు



హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్12 స్థానిక మండల కేంద్రంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఏర్పాటు చేసినటువంటి అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా సబ్ కలెక్టర్ కు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు సిఐటియు నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజ్, నవీన్, సతీష్ లు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పాఠశాలలో చదివే బాలురు కోసం 2015 సంవత్సరంలో కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎస్.సి బాలుర వసతి గృహం కోసం సొంత ప్రభుత్వ భవనం నిర్మాణం చేపట్టడం జరిగింది. కానీ అది ప్రారంభం అయ్యి దాదాపు రెండు సంవత్సరాలు కూడా గడవక ముందే మూత పడడటం చాలా దారుణం అది ప్రభుత్వ అధికారుల వైఫల్యానికి కారణం అని.హొలగుంద మండల కేంద్రంలో ఉన్న పాఠశాలకు చుట్టూ పక్కన ఉన్న దాదాపు 10 గ్రామాల నుండి విద్యను అభ్యసించడాని విద్యార్థులు వస్తు ఉంటారు. ఇక్కడ నాలుగు మీడియంలను కలిగి వుండటం విశేషం అందువల్ల అధిక సంఖ్యలో విద్యను అభ్యసిస్తున్నరు.విద్యార్థులు పాఠశాలకు రోజు రావడం వెళ్లడం చాలా ఇబ్బంది కరంగా ఉంటుంది. కావున అదే వసతి గృహం గనక ప్రారంభంలో ఉంటే విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉండేది.వారి తల్లిదండ్రులు వలసలు వెళ్ళినా కూడా హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించేవారు.కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రారంభం అయిన రెండు సంవత్సరాలకె మూత పడటం చాలా దారుణం.కావున ఇప్పటికైనా కలెక్టర్, సబ్ కలెక్టర్ గారు సంబంధించిన అధికారులు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభం చేసి విద్యార్థులకు,ఇక్కడ ఉన్న పేద విద్యాపాల్గొన్నారు తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకుని వసతిని ఏర్పాటు చేస్తారని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమేల్, రాజ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా స్థాయి జూనియర్ బాల బాలికల కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

పల్లె వెలుగు కోసిగి: ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఎలమంచిలి శ్రీకాంత్ ఆదేశాల మేరకు 26 అంతర్ జిల్లా జూనియర్ బాల,బాలికల కబడ్డీ పోటీలు ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో సెప్టెంబర్ నెల 22 తేదీ నుండి 25 వ తేదీ వరకు వరకు జరగబోయే 51వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో భాగంగా కర్నూలు జిల్లా బాల,బాలికల కబడ్డీ జట్టును ఎంపిక 15.9.2025 సోమవారం కోసిగి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు చావిడి వెంకటేష్, కార్యదర్శి వలకలదిన్నె వెంకటేష్, తెలిపారు. జూనియర్ బాల,బాలికల కబడ్డీ పోటీలో పాల్గొనే క్రీడాకారులు 01.01.2006 తర్వాత జన్మించిన వారు ఉండాలన్నారు.బాలురు 75 కేజీలు,బాలికలు 65 కేజీల లోపు బరువు కలిగిన ఉండాలన్నారు.బర్త్ సర్టిఫికెట్, ఎస్.ఎస్.సి జిరాక్స్ మార్క్స్ మెమో,ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9 గంటలకు కోసిగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కబడ్డీ ఎంపిక పోటీలలో కర్నూలు జిల్లాకు సంబంధించిన కబడ్డీ క్రీడాకారులు బాలురు, బాలికలు పాల్గొనాలన్నారు. కర్నూలు జిల్లాలో ఉన్నా వ్యాయామా ఉపాధ్యాయులు తమ యొక్క క్రీడాకారులు తీసుకుని రావాలన్నారు.సెలెక్షన్స్ కి (మ్యాట్ షూస్ కబడ్డి డ్రస్) తప్పక ఉండాలని తెలిపారు.వివరాల కొరకు ఈ నెంబర్ ను 9177320094 సంప్రదించగలరు..

## విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి




**హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్12** మండల కేంద్రంలో మదాసి మాదరి కురువ సంఘం మండల గౌరవాధ్యక్షులు కాళికా ప్రసాద్ ఆధ్వర్యంలో మానేకుర్తి గ్రామం లో కురువలు ఆరాధ్య దైవం శ్రీ భక్త కనక దాస్ విగ్రహం పగలుకొట్టిన గుర్తుతెలియని దుండగలను వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు.. అలాగే మదాసి మాదరి కురువ సంఘం సలహాదారుడు శేషప్ప, రామాంజనేయులు డాక్టర్,ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి కురువ మల్లయ్య సంఘము నాయకులు యస్ కె గిరి, సంఘ మండల అధ్యక్షుడు పంపాపతి,మాట్లాడుతు మానేకుర్తి గ్రామం లో కురువల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనక దాస్ విగ్రహం చెయ్యి పగల కొట్టడం కురువల అందరి మనోభావాలు దెబ్బతినే విదంగా ఉన్నాయి భవిష్యత్ లో ఇలాంటి ఎక్కడ కాకుండా చూడాలని శ్రీ కనక దాస్ విగ్రహం పగలుకొట్టిన వ్యక్తులు వెంటనే అరెస్టు చేసి శిక్షంచాలిని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, మండల కార్యదర్శి ముద్దటమాగి గాదలింగ,యం డి హళ్లి సర్పంచ్ సుధాకర్,వందవాగిలి సర్పంచు భర్త శేషప్ప,నేరానికి సోమప్ప,ఎలార్తి సర్పంచ్ తమ్ముడు చిన్న దర్గాప్ప, క్రాంతి వీర సంగోల్లి రాయన్న ఆలూరు తాలూక ప్రధాన కార్యదర్శి మంజునాథ్ గౌడ్, మండల కమిటీ మెంబర్ సిద్ధప్ప,గజ్జల్లి డీసీ బొజ్జన్న,నేరానికి రమేష్ చిన్న మంజు,బాల్లేప్ప,మల్లికార్జున,పూజారి రామలింగ,హొళగుందా మల్లికార్జున,అడివప్ప, మంజు,వాట్టెప్ప,పెద్దహ్యాట సోమశేఖర్,అడివప్ప,ఎలార్తి కట్టే సిద్దప్ప, గోపాల్,బసవ,కురువ కులస్తులు ఫల్గొన్నారు.

## టీజీపీఎస్సీని ప్రక్షాళన చేయాలి.

### టీ.వీ.యు.వి రాష్ట కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 12, పల్లె వెలుగు** ఈరోజు మందమర్రి మండల కేంద్రంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీ.వీ.యు.వి) ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి,గ్రూప్ వన్ పరీక్షను తిరిగి మరల నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ....టీజీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని కాబట్టి టీజీపీఎస్సీ బోర్డులోని సభ్యులను తక్షణమే తొలగించి టీజీపీఎస్సీ ని ప్రక్షాళన చేయాలని పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లక్షల మంది విద్యార్థులు సంవత్సరాల తరబడి కోచింగ్ ల కోసం అప్పులు చేసి పరీక్షలకు సన్నద్ధమైతే టీజీపీఎస్సీ బోర్డు నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లే విధంగా వ్యవహరించడం సిగ్గు చేటు అని అన్నారు. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో తప్పులు జరిగాయని గౌరవ హైకోర్టు గత పరీక్షలను రద్దు చేయడం గాని లేదా పునర్ మూల్యాంకనం గాని చేయాలని చెప్పినా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును పై బెంచీ లో సవాలు చేస్తామని చెప్పి టీజీపీఎస్సీ చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.టీజీపీఎస్సీ తన పద్ధతినీ మార్చుకొని మరల నోటిఫికేషన్ వేసి పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీ బోర్డు నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యశ్ కుమార్, నిపూర్ రాజు, విషు?,శివ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.



**రుద్రవరం.పల్లె వెలుగు :** నేడు మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏయి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ

రుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా 13-09-2025 వ తేదిన రెండవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 05-00 గంటల వరకు సప్లై ఉండదు. కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున వినియోగదారులు రైతులు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## పక్క రాష్ట్రాల్లో రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ చేసీంది.

### , కానీ మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏం చేసింది రైతు సంఘం కార్యదర్శి బసాపురం గోపాల్.



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 13** పక్క రాష్ట్రాల్లో రైతుల కోసం రెండు లక్షలు రుణమాఫీ చేసింది అని మన రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏమి చేసిందని రైతు సంఘం కార్యదర్శి బసాపురం గోపాల్ అన్నాడుఆదోని మండలం బైచిగిరిగ్రామంలోహరి సింగ్ అధ్యక్షన రైతు సంఘం సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్ గారు రైతు సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు జి అంజిత్ గౌడ్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహాకూటమి ప్రభుత్వం వచ్చి సుమారు ఒకటిన్నర సంవత్సరం అయినా ఇప్పటివరకు రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదు పక్కన తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసింది మన రాష్ట్రానికి ఒక పైసా కూడా ఇవ్వలేదు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చినటువంటి కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు 50 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇస్తానని అలాగే డిగ్రీ పాసైన విద్యార్థులకు ఉద్యోగము లేకపోతే నెలకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇస్తానని ఇప్పటిదాకా అమలు చేయలేదు అలాగే ప్రతి 18 సంవత్సరాల నిండిన ఆడపడుచులకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని ఇంతవరకు ఒక నైవే పైసా కూడా ఇవ్వలేదు ఇంతకుముందు ఇచ్చిన ప్రభుత్వము పింఛన్లను నానా శాఖలు చెబుతూ తొలగించడం జరిగినది కాబట్టి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకపోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేపడతానని బసాపురం గోపాల్ అన్నారుఅనంతరం రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది బైచిగిరి రైతు సంఘం శాఖ అధ్యక్షుడిగా టి రాజు శాఖ కార్యదర్శిగా రతన్ ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి సహాయ కార్యదర్శిగా వీరేంద్రను వీరితోపాటు 11 మంది రైతు సంఘం సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్ తెలిపారు

## బుట్టా రేణుక నిజాలు తెలుసుకొని మాట్లాడండి

## ఫేక్ ప్రచారానికి కేరాఫ్ వైసీపీ





**5 ఏళ్లలో వంద పడకల ఆసుపత్రి పూర్తి ఎందుకు చేయలేదు**

**వైసీపీ తప్పిదం వల్ల పరికరాలు సక్రమంగా లేవు,**

**డెలివరీలో ఎమ్మిగనూరుకు మొదటి స్థానం,**

**సూపర్ సిక్స్ 90 శాతం అమలు చేశాం**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర రెడ్డి**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 12** ఎమ్మిగనూరు ప్రభుత్వం ఆసుపత్రి గురించి మాజీ ఎంపీ, వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుక నిజాలు తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం (12-09-2025) తేదీ జనసేన పార్టీ ఇంచార్జి రేఖ గౌడ్, బీజేపీ నాయకులు నరసింహులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఫేక్ ప్రచారాలకు కేరఫ్ వైస్సార్సీపీ అని, కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచికి తప్పుడు ప్రచారం చేయడమే లక్ష్యంగా పని పెట్టుకుందన్నారు. బుట్టా రేణుక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సరిగ్గా లేరని, పరికరాలు సక్రమంగా లేవనడం వద్దూరంగా ఉందన్నారు. నాబార్డ్ నిధులు కింద టిడిపి హయాంలో 100 పడకల ప్రభుత్వాసుపత్రి మంజూరు చేశారని, కానీ వైసీపీ ఐదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆసుపత్రిలో ఓపి గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త ఆసుపత్రిలో పరికరాలు మార్చడానికి సమయం పడుతుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని పరికరాలు సక్రమంగా లేవని చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఇంకా కావాల్సిన సౌకర్యాల గురించి తాను అసెంబ్లీలో చర్చిస్తానని తెలిపారు. గతంలో వైసిపి తప్పిదం వల్ల పరికరాలు సక్రమంగా లేవని చెప్పారు. క్రిటికల్ కేర్ కొరకు కేంద్రం కు ప్రతిపాదన పంపామని, మనకు నేషనల్ హైవే ఉంటేనే ఈ కేర్ మంజూరు అవుతుందని అందువలన మొదటగా నేషనల్ హైవే పనులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు ఆసుపత్రి డెలివరీలో రాష్ట్రంలోనూ మొదటి స్థానం నిలిచిందని, మొన్నటి రోజు జుబేదా అనే మహిళకు ప్రసవంలో ఐదు కేజీల బాలుడు సజావుగా డెలివరీ చేయడం వైద్యుల మంచి పనితనం అన్నారు. చెప్పిన మాటలు విని వాస్తవాలు తెలుసుకోకుండా బుట్టా రేణుక మాట్లాడుతున్నారన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ 90 శాతం మేరా అమలు చేసిందని విజయోత్సవ సభ దిగ్విజయంగా చేశామన్నారు. మంత్రి నారా లోకేష్ సభకు హాజరు కాకుండా నేపాల్ లో చిక్కుకున్న తెలుగు వాడి కోసం సురక్షితంగా మన ప్రాంతానికి తీసుకురావడానికి చేసిన కృషి ఫలితంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. మాజీ సీఎం జగన్ తమ హయాంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేశామని చెప్పడం చూస్తుంటే మన కర్నూలు జిల్లాలోని ఆదోని దగ్గర ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ పూర్తి అయ్యిందా అంటూ సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వైసిపి అడ్డు తగులుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అసంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి. సిఐ. కిరణ్ కుమార్ రెడ్డి. ఎస్సై నాగార్జున రెడ్డి.



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలో గల బిలకలగూడూర్ గ్రామంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి మరియు గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో గ్రామ ప్రజలతో వారు మాట్లాడుతూ గ్రామంలో అల్లర్లు సృష్టించి గొడవలకు దారి తీస్తే అలాంటి వారి పైన కేసులు నమోదు చేసి రౌడీషీటర్ ఓపెన్ చేస్తాం, అసంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి గ్రామ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని తెలిపారు అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు మరియు మోటార్ సైకిల్ నడిపే వారికి ప్రతి ఒక్కరికి కచ్చితంగా లైసెన్సులు సంబంధిత వాహన పత్రాలను వాహనం దగ్గర ఉంచుకొని పోలీసులకు సహకరించాలని తెలిపారు. కులమతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా వ్యతిరేకంగా అసత్య ప్రచారాలు సృష్టించి గ్రామంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా ఉండాలని తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వారి కుటుంబ సభ్యుల విద్యార్థులతో పాటు మంచి విద్యాబుద్ధులు నేర్పించుటకు దోహదపడాలి. రాజకీయాలకు గొడవలు దూరంగా ఉండి మీ పిల్లల భవిష్యత్తులో సర్వనాశనం చేసుకోవద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనలు నడిపిన 06 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి 10,000/- చొప్పున 60,000/- జరిమాన విధించిన న్యాయస్థానం.

### నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా .

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని వై జంక్షన్ వద్ద నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయచుండగా మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడిన సదరు వ్యక్తులను విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేశారు . గౌరవ నంద్యాల 1 %ర్% క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా సదరు గౌరవ జడ్జి , ముద్దాయి లకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమాన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడ%శ% జరిగింది.

## వెలుగోడులో విషాదం: ట్రాక్టర్ బోల్తా మహిళ మృతి..

**సెప్టెంబర్ 12 వెలుగోడు**: మండలలో శుక్రవారం ఉదయం విషాదకర ఘటన జరిగింది. పొలం పనుల కోసం కూలీలను తీసుకెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ఘటనలో మహిళ వరలక్ష్మిదేవి ప్రాణాలు కోల్పోగా , మరికొందరు గాయపడ్డారు.వెలుగోడుకు చెందిన ఆంజనేయులు తన పొలానికి కూలీలను తీసుకెళ్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. గాయపడిన వారు మహిళలు, స్వల్ప గాయాలతో వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు సాక్షుల మాటల్లో: "అదే సమయంలో " మేము పక్కనే ఉన్నాం. ఒక్కసారిగా ట్రాక్టర్ అదుపు తప్పింది. అందరూ కేకలు వేస్తూ పడిపోయారు," అని స్థానికులు చెప్పారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన వెలుగోడు గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామస్థులు మృతుల కుటుంబానకి సంతాపం తెలియజేశారు.

## యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు

### - దువ్వూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వినోద్ కుమార్



**దువ్వూరు సెప్టెంబర్ 12 పల్లె వెలుగు ప్రతినిధి** యూరియాను మరియు ఇతర ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్ మండలంలోని ఎరువుల దుకాణాల డీలర్లను హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం యూరియా బస్తాల అక్రమ తరలింపు పత్రికా కథనాల మేరకు తాము మరియు వ్యవసాయ అధికారులు స్పందించి సదరు దుకాణంలో తనిఖీ నిర్వహించి రికార్డులలో నమోదైన యూరియా నిల్వకు దుకాణంలో ఉన్న నిల్వకు తేడా ఉండడంతో రైతులను మోసగించి అధిక ధరలకు అమ్మి అక్రమ లాభం పొందినట్లు విచారణలో తెలియడం జరిగిందని సదరు దుకాణంపై కేసు కూడా నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే రైతులకు అందాల్సిన ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించిన అక్రమంగా నిల్వ ఉంచిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల పాసుబుక్కులు చూసి ఎన్ని ఎకరాలకు ఎంత మేర అవసరం ఉంటుందో ఆ మేరకు మాత్రమే విక్రయించాలని సూచించారు. విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఎస్సై తెలిపారు. దుకాణంలోని స్టాక్ రిజిస్టర్లను మరియు లైసెన్సు విక్రయ రికార్డులను తనిఖీ చేశారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాలు సీజ్ చేయడంతో పాటు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని దుకాణదారులను హెచ్చరించారు. అలాగే మండలంలోని రైతు సేవా కేంద్రాలలో పనిచేసే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు తమ పరిధిలో యూరియా పంపిణీ ఉన్నప్పుడు తమకు సమాచారం అందిస్తే పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## విద్యుత్ స్తంభానికి మరమ్మత్తులు.

### విద్యుత్ శాఖ ఏఈకి రైతుల కృతజ్ఞతలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం బొల్లవరం గ్రామంలోని వరి పంట పొలాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విద్యుత్ స్తంభం నేలకు ఒరగడంతో విద్యుత్ శాఖ అధికారులకు రైతులు తెలిపారు. శుక్రవారం మండల విద్యుత్ శాఖ ఏఈ ఈ ప్రభాకర్ రెడ్డి వెంటనే అప్రమత్తమై త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు.విద్యుత్ స్తంభాన్ని యధా స్థానంలో ఏర్పాటుచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టడంతో విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది భాస్కర్, అనిల్ లకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయోజనం ఉన్న పధకానికి ప్రచారం లేక నష్టపోతున్న నిరుపేద కుటుంబాలు.

## నిరుపేద కుటుంబంలో ఇంటి యజమాని మృతి చెందితే 20వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా అందుతుంది. మంచిర్యాల జిల్లాలోని ప్రతి మండల, మున్సిపల్ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ ఏర్పటు చేయాలి.

## తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య (టీబీఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి జాగిరి రాజశేఖర్ ల ఆధ్వర్యంలో కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 12, పల్లె వెలుగు** కుటుంబ యజమాని పోషణ కోసం ఆదాయం సంపాదించే వ్యక్తి ఏదైనా సందర్భంలో మరణిస్తే కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) ద్వారా 20,000 ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచే ఈ పథకం గూర్చి ప్రజలకు సరైన అవగాహన లేక కుటుంబ పెద్దని కోల్పోయిన నిరుపేదలు సహాయం పొంద లేకపోతున్నారని, వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం రోజున తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య(టీబీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నస్పూర్ లోని సమీక ృత జిల్లా కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్ ప్రధాన కార్యదర్శి జాగిరి రాజశేఖర్ లు మాట్లాడుతూ...... ఎంతోమంది నిరుపేదలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి తినడానికి తిండి లేక,కట్టుకోవడానికి బట్ట లేక,నివాసానికి సరైన ఇల్లు లేక ఇబ్బంది పడుతూ శ్రమని నమ్ముకుని బ్రతుకులీడుస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని అలాంటి కుటుంబంలో కుటుంబ పోషణకై ఆరుగాలం కష్టపడుతున్న కుటుంబ పెద్ద ఏదైనా అనుకోని ప్రమాదంలో మరణిస్తే వారికి బాసటగా (ఎన్ ఎఫ్ బి ఎస్) జాతీయ కుటుంబ లబ్ధి పథకం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి అందుకోవటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం గురించి చాలామందికి తెలియకపోవడం, ముఖ్యంగా ప్రభుత్వాలు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రచారం చేయకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. గ్రామీణ%--%పట్టణ బీద కుటుంబాలు సరైన పని దొరక్క పోషణకు సరిపడే ఆదాయం లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని వారు తెలిపారు. ఇలాంటి సమయంలో పని చేస్తున్న కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబం మరింత సంక్షోభంలో పడుతుందని వారు అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ పథకం అనుకొన్న టార్గెట్ చేరక అవగాహన లేక నిరాదరణకు గురై అమలు బలహీనంగా మారిందని, ఈ పథకం క్రింద ప్రతి ఏటా రాష్ట్రంలో 7794 మందికి ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉంది.ఈ పథకం పై గ్రామ మండల పట్టణాలలో తగినంత అవగాహన కల్పించకపోవడం వల్ల అర్హులైనవారిలో చాల మంది ప్రయోజనం పొందలేక పోతున్నారని, తగినన్ని అర్జీలు రాక సెర్ప్ వద్ద సుమారు 60కోట్ల నిధులు మురుగుతున్నాయన్నారు. ఎన్.ఎఫ్.బి.ఎస్ పథకం క్రింద అందించే సహాయం 20,000/- కు పెంచిందని, ఇది 12.04.2017 నుండి అమలులోకి వచ్చింది, %+.ూ. వీం చీూ.25, స్%. 12.04.2017). ప్రస్తుతం ఈ పథకానికి అవసరమైన మొత్తం నిధిని కేంద్ర ప్రభుత్వమే అందిస్తున్న ఈ విషయాన్ని పలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కలిగిస్తూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సహకరించాలని, మంచిర్యాల జిల్లాలో, పారిశ్రామిక ప్రాంతంలో చిన్న చితకా పనులు చేసుకుని జీవించే వారు ఎక్కువ శాతం ఉన్నారని, దురద ృష్టశాత్తు వల్ల ఇంటి పెద్ద కోల్పోయి కనీసం అంత్యక్రియలకు కూడా డబ్బులు లేని కుటుంబాలను ఎన్నో చవి చూశామని కావున అలాంటి వారి కోసం ఉన్న జాతీయ కుటుంబ లబ్ధి పథకం అర్హులైన వారికి అవగాహన కల్పించకుంటే ఆ పథకం ఉండి లేనట్టే అని వారు తెలిపారు. కనుక నిరుపేదల కోసం ఈ పథకాన్ని ప్రచారంలోకి తీసుకరావాలని, మునిసిపల్ , మండల తహశిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, మునిసిపల్ ద్వారా ఇచ్చే (%చీూజ%) నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ బాధితులను ఇబ్బంది పెట్టకుండ మెప్మా సిబ్బంది ఇవ్వాలని కలెక్టర్ కు వివరించామని తెలిపారు.



# మంచిర్యాల రైల్వే స్టేషన్ లో 15 న వందే భారత్ రైలు ప్రారంభం.

## మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్.దేవేందర్.




**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 12, పల్లె వెలుగు** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 15వ తేదీన మంచిర్యాల రైల్వే స్టేషన్ లో కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వందే భారత్ రైలు ప్రారంభించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్. దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 8.15 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ - సికింద్రాబాద్ రైలును జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని, అధికారులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాధించడం అభినందనీయం.

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్.




**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 12, పల్లె వెలుగు** విద్యార్థి స్థాయి నుండి ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాధించడం అభినందనీయమని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లిలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, బాలుర వసతి గ ృహంలో గతంలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివ ృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, సంక్షేమ వసతి గ ృహంలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు చిన్నతనంలోనే ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ప్రయత్నించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు కళాశాల సమయంలో ఉన్నత ఉద్యోగాలలో పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న అధికారులను పూర్తిగా తీసుకోవాలని తెలిపారు. పూర్వ విద్యార్థులైన సన్మాన గ్రహీతలను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులు జి. విలాస్ (టీచర్), సిహెచ్. రాజన్న (కానిస్టేబుల్ ), జి. ప్రదీప్ (కానిస్టేబుల్ ), జి. వెంకట స్వామి (కానిస్టేబుల్), డి శ్రీకాంత్ (కానిస్టేబుల్), సిహెచ్. శ్రీనివాస్ (కానిస్టేబుల్), డి.సుగుణాకర్ (జూనియర్ అసిస్టెంట్), వి.వికాస్ (జూనియర్ లైన్మెన్), ఏ.సాయి క ృష? (జూనియర్ లైన్మెన్) లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వసతి గ ృహ సంక్షేమ అధికారి జి. వెంకటేశం, వసతి గృహ సంక్షేమ అధికారిని సరిత, వసతి గ ృహ అధికారులు శ్రీనివాస్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలో పడకేసిన వైద్య వ్యవస్థ.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు ఔట్ ఆఫ్ స్టాక్. తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలు.




**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12, (పల్లె వెలుగు న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 21 నెలలుగా బిల్లులు విడుదల చేయకపోవడంతో, ప్రభుత్వ ఆసుపత్రులకు మందుల సరఫరా నిలిపివేసిన డిస్ట్రిబ్యూటరు వైద్యాధికారులు ఎన్ని సార్లు నచ్చజెప్పినా, బిల్లులు విడుదల అయ్యేంత వరకు మందులు సరఫరా చేయబోమని తేల్చి చెప్తున్న లోకల్ డిస్ట్రిబ్యూటర్లు, గర్భిణీలకు ఇచ్చే ఇంజెక్షన్లు, అనస్తీషియా ఇంజెక్షన్లు లాంటి కీలకమైన మందులు లేకపోవడంతో ప్రైవేటు మెడికల్ షాపుల్లో వాటిని కొంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద రోగులు,ప్రజాపాలన, నిరుపేదల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుని, కనీసం ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు కూడా అందించకపోవడం దారుణమని మండిపడుతున్న బాధితులు.

# మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వం గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్,

## ఏ ఐ టి యు సి ములుగు జిల్లా.





**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12, (పల్లె వెలుగు న్యూస్)** ములుగు జిల్లా కేంద్రంలోని భాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు, మల్లంపల్లి మండలాల సంయుక్త సమావేశము గున్నాల రాజకుమారి,అంకం పద్మ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ పాఠశాలలలో వంటలు చేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అంటే ప్రభుత్వానికి, అధికారులకు చిన్నచూపు అన్నారు అందుకే వారి సర్వీసు,సేవాభావానికి ఏమాత్రం విలువ ఇవ్వకుండా హేళనగా చూస్తున్నారు అన్నారు,వంట కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించాలని కోరుతూ అనేక దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే వంటలు చేస్తున్న సందర్భంలో ప్రమాదాలకు గురై ప్రాణాలు పోయే పరిస్థితులు కూడా జరిగాయి అన్నారు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గాంధినగర్ లో, హన్మకొండ జిల్లా కటాక్షపూర్ లో,నిన్న నిజామాబాద్ జిల్లా అమ్రాధ్ ఉన్నత పాఠశాలలో లలిత అనే కార్మికురాలు ఇలా గంజి పడి ఒకరు, కుక్కర్ పేలి ఒకరు, కూర పడి ఒకరు,ఇలా అనేక మంది వంట కార్మికులకు విపరీతమైన గాయాలై నడువలేని స్థితిలో ఉన్నారు. ఇదంతా విధ్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందిస్తున్న సందర్భంలో జరిగినవే లక్షలాది రూపాయలు వారు స్వంతంగా పెట్టుకోవలసిన పరిస్థితితులు వీరు ప్రభుత్వం లో భాగస్వాములు కారా వారి ఖర్చులు ప్రభుత్వం భరించకూడదా అన్నారు కనుక వెంటనే ప్రభుత్వం స్పందించి వంట కార్మికులకు భీమా కల్పించి పరిహారాలు అందించాలని డిమాండ్ చేశారు, ఇప్పటికే లక్షలాది రూపాయలు స్వంత డబ్బులు పెట్టి వంటలు చేస్తుంటే ఆ బిల్లులు నేలల తరబడి పెండింగ్లో ఉండి అప్పుల పాలౌతుంటే, మల్లీ ప్రమాదాలు జరుగుచున్న సందర్భంలో ప్రభుత్వం భరించక పోతే ఎలా అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పరిహారాలు చెల్లించాలని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్రంలో ఉన్న 54200 మంది వంట కార్మికులను సమీకరించి ఏఐటియుసి నాయకత్వంలో ఉద్యమాలు నిర్వహస్తము అన్నారు,,ఈ సమావేశంలో గున్నాల రాజకుమారి,గుండ్రెడ్డి శ్రీనివాస్,మాలగాని కమల,పౌర రాధ,మాడిశెట్టి భాగ్య,సలువాల స్వరూప, కొత్త కనుకలక్ష్మి, కొత్త పూల,ఆసరి లక్ష్మి,ముత్యం రవీంద్ర,,అకఖం పద్మ, బండి సరోజన,పోరిక ప్రమీల,భానోత్ బుల్లీ,భానోత్ కమల,సార సుగుణ,పల్లెవేణ మల్లిఖాంభ, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు రాష్ట రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి.

## ఐఎఫ్టియు రాష్ట ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్.

**కేసముద్రం, సెప్టెంబర్ 12** :కేసముద్రం మండల కేంద్రంలో శని, ఆదివారాల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్ అధ్యక్షతన కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 13,14 తేదీలలో ప్రస్తుత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న పరిస్థితుల పైన, కార్మిక వర్గంపై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలపై భవిష్యత్ కార్యాచరణ, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న పరిస్థితుల కార్యచరణ రూపొందించుకొని ప్రకటిస్థామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు హెచ్ లింగ్యా, మిట్టగడుపుల వెంకన్న, పిన్నోజు చంద్రమౌళి, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సిబ్బందిపై ఉద్దేశపూర్వకంగానే దాడి జరిగింది.

## తాడ్లపేట అటవీ రేంజ్ అధికారి వి. సుష్మ





**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 12, పల్లె వెలుగు** జిల్లాలో తాడ్లపేట అటవీ రేంజ్ పరిధిలో అటవీ సిబ్బందిపై ఉద్దేశపూర్వకంగానే దాడి జరిగిందని తాడ్లపేట అటవీ రేంజ్ అధికారి వి. సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. లింగాపూర్ బీట్, తాడ్లపేట రేంజ్ లో దండేపల్లి మండలం దమ్మన్నపేట, మామిడిగూడ ప్రాంతాల ఆక్రమణదారులు ప్రణాళికబద్ధంగా అటవీ సిబ్బందిపై దాడి చేసి గాయపరిచారని తెలిపారు.విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ ఎస్ వో) బాలక ృష?, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్ బిఓ) పరమేశ్వర్, బేస్ క్యాంప్ వాచర్ రాజేందర్ లపై కొడవళ్లు, గొడ్డళ్లు, కర్రలతో దాడి చేసి మిర్చి పొడిని అటవీ సిబ్బంది కళ్ళపై బలవంతంగా రుద్దారని తెలిపారు. సిబ్బందిపై దాడి చేసే సమయంలో గుంపుగా వెంబడించారని, స్పష్టంగా ముందస్తు ప్రణాళికతో హింసాత్మక చర్యకు పాల్పడి సిబ్బందికి గాయాలు చేశారని తెలిపారు. ఈ ఘటనలో నిందితుడిపై దండేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

# బాలాజీ సింగ్ తండ్రి ఠాకూర్ రతన్ సింగ్ పార్థీవదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**వెల్దండ సెప్టెంబర్ 12 పల్లె వెలుగు దినపత్రిక:** రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఠాకూర్ . బాలాజీ సింగ్ తండ్రి ఠాకూర్. రతన్ సింగ్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ. వెంకటేష్, వెల్దండ మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి సంజీవ్ కుమార్ యాదవ్, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణావత్. శంకర్ నాయక్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, వెల్దండ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి నివాళులు.

**కేసముద్రం, సెప్టెంబర్ 12** కేసముద్రం సిపిఎం మండల కార్యాలయంలో మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఢిల్లీ జేఎన్టీయూలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా పోలీట్ బ్యూరో, రాజ్యసభ సభ్యులుగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, మధ్య తరగతి ప్రజల తరపున అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించారన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసం క ృషి చేసిన ఏచూరి ఆశయాలు కొనసాగించడానికి అందరం కలిసి పని చేయడమే ఆయనకిచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్, నీరుటి జలంధర్, ఆల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య, బండి దర్గయ్య, గుగులోత్ కేశ్య నాయక్, ముద్రకోల సారయ్య, గుండెల శారద, దొంతరబోయిన సరిత, తాళ్లపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు తప్పిన ప్రమాదం..

కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో సముద్రం ఉగ్రరూపం దాల్చింది. తీర ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్లిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ పెను ప్రమాదం నుంచి త్రుటిలో బయటపడ్డారు. ఆయనను అలలు చుట్టుముట్టడంతో అక్కడున్న వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఉప్పాడ తీరంలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీని ప్రభావంతో ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. భారీ కెరటాల తాకిడికి రోడ్డు కోతకు గురై పూర్తిగా ధ్వంసమైంది. ఈ పరిస్థితిని పరిశీలించడానికి వర్మ అక్కడికి వెళ్లారు.

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.





**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 12, పల్లె వెలుగు** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదులు, పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి మహేందర్, డి.ఈ.యు.యు.ఐ.డి.సి. ఎ.ఈ. వినయ్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివ ృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల పరిధిలో చేపట్టిన అభివ ృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున విద్యార్థులకు ఎలాంటి సీజనల్ వ్యాధులు, ఎలర్జీ ఇతర లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన తయారీ సమయంలో తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని, వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

